


# విజయభాను





విశాఖపట్నం, శుక్రవారం 13-03-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 160 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## భయభ్రాంతులకు గురికావద్దు

- ముందుజాగ్రత్త చర్యలు ప్రధానం
- విదేశీ పర్యటనలు రద్దు చేసుకోండి
- వీసాలపై ముందుగా నిషేధం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ : దేశంలో కరోనా వైరస్ ప్రభావం తీవ్రంగా ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రజలు భయ భ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదని, తగు జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని మోదీ ట్వీట్ చేశారు. అంతేకాకుండా ఏ కేంద్ర మంత్రి కూడా కొన్ని రోజుల పాటూ విదేశీ పర్యటనలు చేయ కూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా దేశ తరువాయి 2లో..

### ఏపీలో అత్యంత శక్తివంతమైన పార్టీ వైఎస్ఆర్ సీపీ

# దశ వసంతాల వేడుక



విశాఖలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు

పాల్గొన్న యంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం: ఎన్నో కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబడ్డారని.. టీడీపీతో కాంగ్రెస్ కుమ్మక్కై ఇబ్బందులు పెట్టినా వెనకడుగు వేయకుండా ప్రజల అండతో ముందుకు సాగారని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. విశాఖ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను గురువారం ఉదయం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో మంత్రి అవంతి శ్రీనివాసరావు, దాడి వీరభద్రరావు, తరువాయి 2లో..

## జగనన్న విద్యా కానుక

- ఆరు వస్తువులతో కిట్లు
- కిట్లు కొనుగోలుకు రూ. 655.60 కోట్లు
- రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.262.24 కోట్లు
- కొనుగోలుకురాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

అమరావతి : జగనన్న విద్యా కానుక కిట్స్ కొనుగోలుకు పరిపాలనా సంబంధిత అనుమతులు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కిట్లు కొనుగోలుకు మొత్తం రూ. 655.60 కోట్లు వ్యయం కానుంది. సమగ్ర శిక్షణ కేంద్ర పథకం ద్వారా ఈ కిట్లు పంపిణీ చేస్తారు. ఇందులో రాష్ట్ర వాటాగా రూ. 262.24 కోట్లు వెచ్చించనుంది.

**ఆరు రకాల వస్తువులతో కిట్లు..**

కాగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ వచ్చే విద్యా సంవత్సరం నుంచి జగనన్న విద్యా కానుక కింద ఆరు రకాల వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్లను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. 1వ తరగతి నుంచి 10 తరగతి వరకు చదివే 42 లక్షల మందికి పైగా తరువాయి 2లో..




## సీఎం పదవి కోసం రాజకీయాల్లోకి రాలేదు

- ప్రజాభిమానం నాకు చాలు
- యువత రాజకీయాల్లోకి రావాలి
- సూపర్ స్టార్ రజనీకాంత్



చెన్నై: తాను ముఖ్యమంత్రి పదవి కోసం రాజకీయాల్లోకి రావటం లేదని, కేవలం మార్పుకోసం వస్తున్నానని సూపర్ స్టార్ రజనీకాంత్ స్పష్టం చేశారు. గురువారం రజనీ మక్కల్ మండ్రమ్ రాష్ట్రవ్యాప్త కార్యదర్శులతో హోటల్ లీలాప్యాలెస్‌లో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తన రాజకీయ భవిష్యత్‌పై రజనీ క్లారిటీ ఇచ్చారు. 2021లో తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయనుందని చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. ధన బలం, జన బలం, కుయుక్తులు.. ఎంతకైనా తెగించేవారొకవైపు.. తరువాయి 2లో..

## అధికారులు ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలి

### ఎన్నికల పరిశీలకులు ప్రవీణ్ కుమార్



విశాఖ సిటీ : జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాణావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు ప్రవీణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. రానున్న జిల్లా పరిషత్, పురపాలక, నగరపాలక, గ్రామ పంచాయితీ ఎన్నికలుకు పరిశీలకులుగా వచ్చిన ఆయన గురువారం కలెక్టరు సమావేశమందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయిలో శిక్షణ పొందినట్లయితే ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించ గలుగుతారన్నారు. పురపాలక, గ్రామపంచాయితీ ఎన్నికల నిర్వహణపై వివిధ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఒకే నెలలో మూడు, నాలుగు ఎన్నికలను నిర్వహించ వలసి వచ్చినందున కార్యాచరణ ప్రణాళికా యుతంగా వుండాలన్నారు. పోలింగ్ కు ముందు, నిర్వహణ సమయంలో, పోలింగ్ అనంతరం చేయవలసిన పనులను విభజించు కోవాలన్నారు. చాలా కాలం తరువాత బ్యాలట్ బాక్సులను, బ్యాలట్ పేపర్లను ఉపయోగింస్తున్నందున అప్రమత్తంగా వుండా లన్నారు. తొంభై శాతం మందికి దీనిపై అనుభవం ఉన్నప్పటికీ ఉదాశీనంగా ఉండరాదన్నారు. ముఖ్యంగా ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్ధులకు యంత్రాంగంపై నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఓటర్ల జాబితా, నిబంధనల అమలు పక్కాగా వుండాలన్నారు. ఎన్నికల నిబంధనలపట్ల అందరికీ అవగాహన కల్పించడం, అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం మూలంగా యంత్రాంగం పై నమ్మకం కలుగుతుందన్నారు. ప్రెస్ అండ్ మీడియా సహకారం ఎంతగానో ఉపయోగ పడుతుందని, టీవీలు, దినపత్రికలలో వచ్చే వార్తల ఆధారంగా చర్యలు చేపట్టినట్లయితే ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించ వచ్చిని చెప్పారు. జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ రిటర్నింగ్, నోడల్, జోనల్ అధికారులు, పోలింగ్ అధికారులు, సిబ్బంది విధులను తు.చ. తప్పకుండా నిబంధనల ప్రకారం నిర్వహించా లన్నారు. మాన్యుల్ పట్ల పూర్తి అవగాహన కలిగించుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏయే తేదీలలో జరిగే ఎన్నికల ప్రక్రియను గూర్చి తెలిపారు. ఆయా దినాలలో చేయవలసిన పనులను, ఏ విధంగా నిర్వహించాలో చెబుతూ శిక్షణా కార్యక్రమాలను శ్రద్ధగా చేసినట్లైతే విధి నిర్వహణ సులువుగా వుంటుందన్నారు. సూక్ష్మ పరిశీలకులకు, అధికారులకు శిక్షణా కార్యక్రమాలు, పోలింగ్ సామగ్రి తరలింపు, చేరవేత, రూట్లు, జోన్లు, పోస్టల్ బ్యాలట్, బ్యాలట్ ప్రింటింగ్, ఏవిధంగా చేయాలన్నదానిపై సవివరంగా తెలిపారు. ఏ మాత్రం ఏమరుపాటుగా వున్నా చర్యలు తీవ్రంగా వుంటాయని గమనించాలన్నారు. పి.వో., ఏ.పి.వో.లకు శిక్షణ తరువాయి 2లో..

## అవినీతిరహిత సమాజ స్థాపనే వైకాపా ధ్యేయం



వార్త 3లో..




## వైసీపీలో చేరుతున్నా..

- చీరాల టీడీపీకి భారీ షాక్
- ఎమ్మెల్యే కరణం బలరాం



ఒంగోలు : ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరుతున్నట్లు టీడీపీ సీనియర్ నేత, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం అధికారికంగా ప్రకటించారు. నియోజకవర్గ కార్యకర్తల అభీష్టం మేరకు వైసీపీలో చేరుతున్నట్లు ఆయన మీడియాముఖంగా వెల్లడించారు. చీరాలలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ కూడదనే తాను ముఖ్యనేతలు, కార్యకర్తలు, అనుచరులతో నిశితంగా చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కరణం స్పష్టం చేశారు. సీఎం జగన్‌తో ఆయన భేటీ అయ్యారు. అనంతరం కరణంకు వైసీపీ కండువా కప్పి సీఎం పార్టీలోకి సాదరంగా తరువాయి 2లో..

## 48 మంది అభ్యర్థులతో జీవీఎంసీ ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ తొలి జాబితా విడుదల

### ప్రకటించిన మంత్రి అవంతి, వైకాపా నేత దాడి



విశాఖపట్నం: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 48 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేసింది. ఈ మేరకు జీవీఎంసీ ఎన్నికల బరిలో దిగే అభ్యర్థుల పేర్లను పర్యాటక శాఖా మంత్రి అవంతి శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నేత దాడి వీరభద్రరావు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి అవంతి మాట్లాడుతూ... జీవీఎంసీ ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**జీవీఎంసీ వైస్సార్‌సీపీ అభ్యర్థుల తొలి జాబితా**

**విశాఖ నార్త్** 44వ డివిజన్ - శ్రీనివాసరావు 2లో..

# భవన నిర్మాణ కార్మికుల ఆందోళన



నర్సీపట్నం: భవన నిర్మాణ కార్మికలకు చెల్లించాల్సిన క్లైములు, స్కాలర్‌షిప్‌లు 2018-19లను వెంటనే చెల్లించాలని, ప్రధాన మంత్రి శ్రమయోగి మాన్‌ధన్ పెన్షన్ పథకంతో సంబందం లేకుండా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కొత్త కార్డులు నమోదుకు, రెన్యూవల్స్‌ను చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నర్సీపట్నం అసిస్టెంట్ లేబర్ కార్యాలయంను విశాఖ భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో నాతవరం, ఆడాకుల, చమ్మచింత, కె.లక్ష్మీపురం, కొత్తవీధి, పాతసంతబయలు, నీలంపేట, కళాసీకాలనీ తదితర సంఘాలుతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామకృష్ణ మాట్లాడుతూ ఆరు నెలలుగా నర్సీపట్నం లేబర్ అధికారులు భవన నిర్మాణ కార్మికులు సభ్యతం నమోదు, రెన్యూవల్ చేయులేదన్నారు.

మంజూరు చేయబడ్డ ప్రస్తుత క్లైమ్‌లు వందలు సంఖ్యలో కార్మికులు బ్యాంక్ ఖాతాకు జమ కాలేదన్నారు. అర్హులైన కార్మికులు వివిధ రకాల ధరఖాస్తులును పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. బ్రోకర్ల కమీషన్ కోసం అనర్హుల పేరున రిజిస్ట్రేషన్లు, క్లైములు చేస్తుంటే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం ఎసియల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అడిగర్ల రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.సత్తిబాబు, డి.శివ, కాళ్ల రాజు, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా మరిడమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



నాతవరం: నాతవరం మండలంలో గల మర్రిపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు, యువకులు అందరి సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అనధికార మద్యం నిర్మూలించుటకు ప్రత్యేక దాడులు



పెద్దాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల మేరకు పెద్దాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అనధికార మద్యం సమూలంగా నిర్మూలించు కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక దాడులు నిర్వహించడమే కాకుండా జె. తిమ్మపురం గ్రామంలో ఇది వరకే పట్టుబడిన ముగ్గురు పాత ముద్దాయి లను. పెద్దాపురం లో ఒక పాత ముద్దాయి ని 110 సిఆర్‌పిసి సెక్షన్ ప్రకారం పెద్దాపురం తహసిల్దార్ వారి ఎదుట హాజరు పరచి బైండోవర్ కేసులు 28,29,30, 31/2020 నమోదు చేసి ఇకపై మరల నేరం చేసిన యెడల తీవ్రమైన చర్యలు తీసుకొనబడుని హెచ్చరికలు జారీ చేయడమైనది. పెద్దాపురం ఎంఆర్‌కె దాస్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐలు కె.తాతారెడ్డి ఎస్.ఎం.సుభాని, సిబ్బంది పాల్గొన్నారు.

## 56వ వార్డు సిపిఎం పార్టీ అభ్యర్థిగా బొట్టా ఈశ్వరమ్మను ఇతర వార్డులలో పోటీచేస్తున్న సీపీఎం అభ్యర్థులను గెలిపించాలి

### సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు



విశాఖపట్నం : జివియంసి ఎన్నికలలో 56వ వార్డు సిపిఎం పార్టీ అభ్యర్థి గా బొట్టా ఈశ్వరమ్మని, ఇతర వార్డులలో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం 45,56,62,63 వార్డుల సిపిఎం అభ్యర్థుల నామినేషన్స్ సందర్భంగా కంచరపాలెం ఊర్వశి జంక్షన్ వద్ద బహిరంగ సభ జరిగింది. ఈ సభలో ముఖ్య వక్తగా పాల్గొన్న రాఘవులు మాట్లాడుతూ విశాఖ నగరంలో 21 వార్డలలో సిపిఎం అభ్యర్థులు ప్రజల కోసం పోటీ చేస్తున్నారని వీరికి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. మహా విశాఖ నగరాన్ని దివాళా నగరంగా మార్చడానికి బిజెపి, వైసీపీ, టిడిపి, జనసేనలు పనిచేస్తున్నాయని అన్నారు. విశాఖ అభివృద్ధి కి గుండెకాయ లాంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ని పోస్కో కంపెనీ కి అమ్మేయడం కోసం బిజెపి పనిచేస్తుంది అని అన్నారు. రైల్వే, షిప్ యార్డు, డాక్ యార్డు, పోర్టు వంటి ప్రభుత్వ రంగ సంస్థల ను అమ్మేసి బిజెపి నాయకుల జేబుల్లో డబ్బులు నింపుకోవడానికి బిజెపి ప్రభుత్వం పనిచేస్తుంది అని అన్నారు. బిఎస్ ఎన్ ఎల్ లో పని చేస్తున్న 60 వేల మంది ఉద్యోగుల ను తొలగించి బిఎస్ ఎన్ ఎల్ ని రిలయన్స్ కు అమ్మేయడం కోసం బిజెపి ప్రభుత్వం పని చేస్తోంది అని అన్నారు. ఇలాంటివి అన్నీ అమ్మేస్తే విశాఖ నగర ప్రజల పరిస్థితి ఏంటో ఆలోచించాలని అన్నారు. బిజెపి ఇన్ని దుర్మార్గపు పనులు చేస్తున్నా రాష్ట్రాన్ని పాలిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్, టీడీపీ, జనసేన పార్టీలు నోరు ఇప్పకపోవడం దుర్మార్గం అని అన్నారు. ఈ నాలుగు పార్టీలు తోడుదొంగలని అన్నారు. విశాఖపట్నం సంపదను కొల్లగొట్టుకొని డబ్బులు సంపాదించడం కోసం కలిసే పనిచేస్తున్నాయని అన్నారు. ఇక్కడ శత్రువుల లాగ నటించినా పార్లమెంట్ లో బిజెపి తో కలిసే నిర్ణయాలు చేస్తున్నారు అని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల తరుపున నిజాయితీగా పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నం ని సిపిఎం ప్రతి నిధులు కాపాడుతారని అన్నారు. ఈ కార్య క్రమంలో 56 వ వార్డు అభ్యర్థి బొట్టా ఈశ్వరమ్మ, 63 వ వార్డు అభ్యర్థి ఎం జగ్గునాయుడు, 62 వ వార్డు అభ్యర్థి పి రామారావు, 45 వ వార్డు అభ్యర్థి పి గౌరీష్ , సిపిఎం జోన్ కార్యదర్శి బి పద్మ, నగర నాయకులు పద్మనాభరాజు , బి జగన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సభ అనంతరం ఊర్వశి జంక్షన్ నుండి జ్ఞానాపురం బ్రిడ్జి వరకూ ర్యాలీ నిర్వహించారు.

# 15 నుంచి బ్రిడ్జి కోర్సులు

మాకవరపాలెం: ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి బ్రిడ్జి కోర్సు ప్రారంభించనున్నట్లు స్థానిక ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శేషగిరిరావు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక వసతులు సమకూర్చే అంశాలపై జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాఠశాల కమిషనర్ పేర్కొన్నారని ఆయన తెలిపారు. 16న ప్రారంభ పరీక్ష జరుగుతుందని ప్రశ్నాపత్రాలు తెలుగు 15, గణితం 15, ఆంగ్లం 30 మొత్తం 50 మార్కులకు పరీక్ష ఉంటుందన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోటవురట్ల: పాములవాక, కె.వెంకటాపురం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. లింగాపురం సమీపంలో 33 కెవి.విద్యుత్ సరఫరా అయ్యే లైన్‌లో మరమ్మత్తుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఎన్నికల నియమావళి పాటించాలి

### రూరల్ సిఐ అప్పలనాయుడు



కోటవురట్ల: ఎన్నికల ప్రవర్తనా నియమావళి అందరూ పాటించాలని నర్సీపట్నం రూరల్ సిఐ కె.అప్పలనాయుడు సూచించారు. మండలంలో రాట్నాలపాలెం గొల్లపేటలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యం, డబ్బు పంపిణీ చేసినట్లు అయితే కేసుల్లో ఇరుక్కొంటారన్నారు. అలాగే పరిమితికి మించి డబ్బులను తీసుకువెళ్లవద్దని, అలా వెళ్లినట్లు అయితే సరైన ఆధారాలు చూపించాల్సి ఉంటుందన్నారు. లేనిచో డబ్బులు సీజ్ చేస్తారన్నారు. అలాగే విద్యార్థులు ఈ ఎలక్షన్‌లో ఎటువంటి తగాదాలు జోలికిపోరాదన్నారు. గొడవల్లో కేసులు నమోదైతే వారి భవిష్యత్ నాశనమౌతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సురేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జెడ్పీటీసీ అభ్యర్థిగా మల్లేశ్వరరావు నామినేషన్



గొలుగొండ: గొలుగొండ నుంచి వైసిపి, టీడీపీ, సిపిఎంల నుంచి జెడ్పీటీసీ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వైసీపీ నుంచి చీడిగుమ్మల గ్రామానికి చెందిన సుర్ల వెంకటగిరిబాబు, టిడిపి నుంచి సాలిక మల్లవరం గ్రామానికి చెందిన పెదిరెడ్ల మల్లేశ్వరరావు, సిపిఎం పార్టీ నుండి కొత్త మల్లంపేట గ్రామానికి చెందిన నెల్లూరి చిరంజీవిలు జెడ్పీటీసీ అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు.

# చోడవరంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



వైసీపీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

చోడవరం : పట్టణంలోని వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వై.సీ.పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, మాజీ జెడ్‌పీటీసీ సభ్యులు బొడ్డేడ సూర్యనారాయణ,జ్యోతుల రమేష్, ఓరుగంటి నెహ్రు,గూనూరు రాజు, మొల్లి సోమునాయుడు, సకలా సూరిబాబు, పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

భీమునిపట్నం: స్థానిక తోటవీధి లో ఎస్ ఓ ఎస్ కుటుంబంలో పిత పథకం లో భాగంగా సంగివలస ఎన్‌ఆర్ఐ హాస్పిటల్ వారు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో సుమారు మూడు వందల మందికి వివిధ వ్యాధుల లకు రక్త పరీక్షలు ఈసీజిలు షుగర్ పరీక్షలు నిర్వహించారు.

ఇందులో ఎన్‌ఆర్ఐ వైద్యులు డాక్టర్ ప్రకాష్ గౌడ్ డాక్టర్ సుస్మిత డాక్టర్ లక్ష్మి డాక్టర్ రాజేష్, ఎస్ ఓ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె దుర్గ రాజు లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## భయభ్రాంతులకు గురికావద్దు

ప్రజలు కూడా అనవసరమైన విదేశీ ప్రయాణాలకు దూరంగా ఉండాలని ప్రధాని కోరారు. కరోనా వైరస్ విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని జాగ్రత్తలూ తీసుకుంటోందని, అంతేకాకుండా కరోనాను అడ్డుకోడానికి అన్ని రాష్ట్రాలకు మార్గదర్శక సూత్రాలను పంపించి, తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. వీటితో పాటు వీసాలపై నిషేధం విధించడం నుంచి అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలను పంపడం వరకూ అనేక చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా తెలిపారు.

## జగనన్న విద్యా కానుక

విద్యార్థులకు ఈ కిట్లను అందిస్తారు. ప్రతి కిట్‌లో 3 జతల యూనిఫామ్ క్లాత్, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, షు 2 జతల సాక్స్‌లు, స్కూల్ బ్యాగ్, బెల్టు ఉంటాయి. యూనిఫామ్ కుట్టించేందుకు అయ్యే ఖర్చులను విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వమే జమ చేస్తుంది. వేసవి సెలవుల అనంతరం స్కూళ్లు తెరిచే నాటికి ఈ కిట్లను పంపిణీ చేయనుంది.

## సీఎం పదవి కోసం రాజకీయాల్లోకి రాలేదు

ప్రభుత్వంతో పాటు ఆ కుబేరుడి ఖజానానే చేతుల్లో ఉంచుకున్న వారు మరో వైపు.. వీరి మధ్య నేను నా సినిమా ఇమేజ్‌తో.. కేవలం అభిమానుల బలంతో జయించటం సాధ్యమా. ప్రజల మనస్తత్వంలో మార్పు రావాలి. యువత రాజకీయాల్లోకి రావాలి. నా పార్టీలో 60శాతం సీట్లు 50ఏళ్ల లోపు వయసుగల వారికి కేటాయిస్తా. ఎన్నికలంటే మామూలు విషయం కాదు. రాష్ట్రంలోని డీఎంకే, ఏఐడీఎంకేలకు 30శాతం ఓట్లు పార్టీలని చూసి వేస్తే మిగిలిన 70శాతం ఓట్లు కరుణానిధి, జయలలితలను చూసి వేశారు. ఇప్పుడు ఆ ఇద్దరూ లేరు. అదే మన విజయానికి మార్గం. ఇప్పుడు నేను రాజకీయాల్లోకి రావటానికి సిద్ధంగా ఉన్నా. తమిళనాడు రాజకీయాలకు పెట్టిందిపేరు. వివేకానంద, గాంధీల జీవితాలలో పెను మార్పులు ఇక్కడే చోటుచేసుకున్నాయి. 2021లో 1967నాటి చరిత్ర పునారావృతం కావాలి. ఓట్లు చీల్చడానికి నేను రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు. తమిళనాడు బాగుకోసం ప్రజలు ఆలోచించాలి. ఏం? పార్టీ ప్రారంభించిన తర్వాత ఇవన్నీ మాట్లాడొచ్చు కదా? ఇదేమన్నా స్ట్రాటజీనా.. అని కొంతమంది అంటున్నారు. అవును.. ఇది నా మనసులోనుంచి పుట్టిన స్ట్రాటజీ, బుద్ధిలోంచి పుట్టినది కాదు. ఎన్నికల సమయానికి పార్టీని సంసిద్ధం చేస్తానని చెప్పారు.

## ఏపీలో అత్యంత శక్తివంతమైన పార్టీ వైఎస్ఆర్ సీపీ

నగర అధ్యక్షుడు వంశీకృష్ణ, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎస్ ఏ రెహ్మాన్, చింతలపూడి వెంకటరామయ్య, తైనాల విజయ్ కుమార్, వెస్ట్ కన్వీనర్ మళ్ల విజయ ప్రసాద్, ప్రేమ్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాభినందనలు తెలిపారు. టీడీపీ కుట్రలను ఎదుర్కొని సీఎం జగన్ ప్రజల మన్ననలు పొందారని చెప్పారు. కార్యకర్తల కృషి వల్లే విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. పాదయాత్ర ద్వారా వైఎస్ జగన్ ప్రజల సమస్యలను తెలుసుకుని.. ప్రజల మన్ననలు పొంది అధికారంలోకి వచ్చామని తెలిపారు.

**పేదల ప్రయోజనాలు కాపాడుతున్నాం..**

ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పేదల ప్రయోజనాలు కాపాడుతున్నామని విజయసాయిరెడ్డి తెలిపారు. వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్ ముందుకెళ్తున్నారన్నారు. 9 నెలల పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా అద్భుత పథకాలు ప్రవేశపెట్టామన్నారు. అమ్మఒడి, పేదలకు ఇళ్ల పట్టాలు వంటి సంక్షేమ పథకాలు చేపట్టామని పేర్కొన్నారు. బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. అన్ని వర్గాలను విజయపథం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతోనే సీఎం మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారని.. ప్రజల ఆమోదంతో తీసుకున్న నిర్ణయాన్ని ఏ శక్తి ఆపలేదని ఆయన స్పష్టం చేశారు.

**వైఎస్సార్‌సీపీ అత్యంత శక్తివంతంగా అవతరించింది..**

151 సీట్లలో గెలిచి వైఎస్సార్‌సీపీ అత్యంత శక్తివంతమైన పార్టీగా అవతరించిందని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రతి విషయాన్ని రెఫరెండం అనడం సరికాదన్నారు. విశాఖ సిటీలోనే పేదలకు లక్షా 52వేల ఇళ్ల స్థలాలు కేటాయించాం. గతంలో ఏ సర్కార్ చేయని పనులు మా ప్రభుత్వం చేస్తోంది. వైఎస్సార్‌సీపీ నైతిక విలువలను పాటిస్తుంది. మా పార్టీలోకి రావాలంటే పదవులకు రాజీనామా చేయాలని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.

**టీడీపీ అరాచకం సృష్టిస్తోంది..**

అవినీతికి, అనైతికతకు మారు పేరుగా చంద్రబాబును అభివర్ణించారు. టీడీపీ నేతలు రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ నేతలు దురుద్దేశంతోనే మాచర్ల వెళ్లారని.. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు టీడీపీ కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. బుద్దా వెంకన్న, బోండా ఉమ గొడవలు సృష్టించడానికే వెళ్లారని ఆరోపించారు. జీవీఎంసీ ఎన్నికల్లో టీడీపీకి ఓటమి తప్పదని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

**48 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన**

మేయర్, డిప్యూటీ మేయర్, జడ్పీచైర్మన్,వైస్ చైర్మన్ పేర్లను ఎన్నికల అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటిస్తారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. 48 స్థానాలకు జీవీఎంసీ అభ్యర్థులను ప్రకటిస్తామని.. మిగిలిన స్థానాలను నేడు ప్రకటిస్తామని తెలిపారు.

**ప్రజలు ఆనందంగా ఉండాలన్నదే లక్ష్యం: అవంతి**

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలన్నదే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని మంత్రి అవంతి శ్రీనివాసరావు పేర్కొన్నారు. వైఎస్ జగన్ వైఎస్సార్‌సీపీ పార్టీ పెట్టి ఉండకపోతే రాష్ట్రంలో బడుగు వర్గాలు అనాథలయ్యేవారన్నారు. రాజ్యసభకు బడుగు వర్గాలకు చెందిన ఇద్దరిని పంపించారని తెలిపారు. చంద్రబాబు.. వర్ల రామయ్యకి గెలిచేటప్పుడు టిక్కెట్ ఇవ్వకుండా ఓడిపోయేటప్పుడు టిక్కెట్ ఇచ్చారని అవంతి శ్రీనివాస్ ఎద్దేవా చేశారు.

## వైసీపీలో చేరుతున్నా..

ఆహ్వానించారు. ఇదిలా ఉంటే.. చీరాల మండలం రామకృష్ణాపురంలోని తన క్యాంపు కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా తాడేపల్లిలోని సీఎం జగన్ క్యాంప్ ఆఫీస్‌కు కరణం బలరాం, ఆయన అనుచరులు బయల్దేరారు. కరణంతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు కూడా వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. కాగా.. స్థానిక ఎన్నికల నామినేషన్లకు కరణం బలరాం దూరంగా ఉన్నారు. గత ఎన్నికల్లో ఆమంచి కృష్ణమోహన్‌పై పోటీ చేసిన కరణం బలరాం నాన్ లోకల్ అయినప్పటికీ 17,419 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు చాలా సన్నిహితంగా ఉండేవారు. 4 సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. కరణం బలరాం పార్టీ వీడటంతో చీరాల టీడీపీకి భారీ షాక్ తగలనుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఈయన చేరికపై ఆమంచి ఎలా రియాక్ట్ అవుతారనేది తెలియాల్సి ఉంది.

## అధికారులు ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలి

పూర్తి స్థాయిలో వుండాలని, పోలింగ్ బందోబస్తు పటిష్టంగా జరిగేలా చూడాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం స్టేషనరీ ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల నిర్వహణ, కౌంటింగ్ ప్రక్రియ గూర్చి తెలియజేశారు. జిల్లా వ్యయపరిశీలకులు నందిని మాట్లాడుతూ ప్రకటనలు, పత్రికలలో ప్రకటనలు, కరపత్రాలు, బ్యానర్లు, వాహనాలు మొదలైన వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలని, వివిధ దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ ను పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టరు శివశంకర్ మాట్లాడుతూ పోలింగ్ కు కావలసిన సామగ్రిని అధికారులకు, సిబ్బందికి అందించే ఏర్పాట్లను గురించి వివరించారు. జాయింట్ కలెక్టరు వేణుగోపాల రెడ్డి పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, పరిస్థితులను గూర్చి వెల్లడించారు. ఈ సమావేశంలో జివియంసి అదనపు కమిషనర్ తమీమ్ అన్సారియా, పి.కోటేశ్వరరావు, సహాయ కమిషనరు ఐటిడిఎ పి.వో. డి.కె.బాలాజీ, పాడేరు సబ్ కలెక్టరు ఎస్.వెంకటేశ్వర్, జెడ్.పి. సి.ఈ.ఓ. నాగార్జున సాగర్, డిపివో గోవిందరావు, డి.ఆర్.డి.ఎ. పి.డి. విశ్వేశ్వరరావు, ఆర్డీవోలు పెంచలకిషోర్, సీతారామారావు, లక్ష్మీశివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 48 మంది అభ్యర్థులతో జీవీఎంసీ ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ తొలి జాబితా విడుదల

| | |
|---|---|
| 25వ డివిజన్ - లీలావతి | 60వ డివిజన్ - డీవీ సురేష్ |
| 46వ డివిజన్ - కె.సతీష్ | 91వ డివిజన్ - జ్యోత్స్న |
| 49వ డివిజన్ - అల్లు శంకరరావు | 92వ డివిజన్ - స్వర్ణలత శివదేవి |
| **విశాఖ ఈస్ట్** 9వ డివిజన్ - కె.స్వాతి | **విశాఖ వెస్ట్** 40వ డివిజన్ - నాగేశ్వరరావు, |
| 11వ డివిజన్- హరికుమార్ | **విశాఖ సౌత్** 27వ డివిజన్ - సర్వేశ్వర్‌రెడ్డి |
| 15వ డివిజన్ - ఎన్.రేవతి | 29వ డివిజన్ నారాయణరావు |
| 18వ డివిజన్ - ధనలక్ష్మి | 31వ డివిజన్ - బత్తిన నాగరాజు |
| 20వ డివిజన్ - ఎన్.లక్ష్మి | 32వ డివిజన్ రామరెడ్డి |
| 21వ డివిజన్ - వంశీకృష్ణ | 33వ డివిజన్ - బచ్చినపల్లి లక్ష్మి |
| 22వ డివిజన్- పి.గోవింద్ | 35వ డివిజన్ కనకనాథ్‌రెడ్డి |
| 23వ డివిజన్- జి.విజయసాయి | 37వ డివిజన్ - వడ్డాది రాజు |
| 52వ డివిజన్ - జి.శ్రీధర్ | 38వ డివిజన్ - సత్యరూప వాణి |

## టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థిగా కేదారి లక్ష్మి నామినేషన్



విశాఖపట్నం సిటీః సిటీ పరిధిలోని 36వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా కేదారి లక్ష్మి నామినేషన్ వేసేందుకు బయలుదేరి వెళ్లారు. తొలుత కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఊరేగింపుగా బయలుదేరి వెళ్లి నామినేషన్ వేశారు.

సౌమ్యురాలు, స్థానికురాలు అయిన లక్ష్మి అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కేదారి లక్ష్మి గురువారం మధ్యాహ్నం జీవీఎంసీ జోన్-3 ఆఫీసులో నామినేషన్ వేసినట్లు టీడీపీ శ్రేణులు తెలియజేశారు.

అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతంగా పాదయాత్రలో పాల్గొన్నారు.

## కర్బన్ ఉద్గారాల ను తగ్గించే ఎలక్ట్రికల్ వాహనాలు

### గీతం వర్క్‌షాప్‌లో ఐఐటి ముంబయి నిపుణుడు



సాగర్‌నగర్ :ప్రపంచ వ్యాప్తంగా కాలుష్య తీవ్రతకు కారణం అవుతున్న వాహనాల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలను తగ్గించడంలో ఎలక్ట్రిక్ వాహనాలు ఉపయోగపడతాయని ఇండస్ట్రియల్ డిజైన్ సెంటర్ డైరక్టర్ డాక్టర్ కె.మున్ని పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గురువారం తేది: 12-3-2020న ప్రారంభం అయిన ఎలక్ట్రికల్ అండ్ హైబ్రిడ్ వాహనాల తయారీ లో ఎదురౌవుతున్న సవాళ్ళు మరియు పరిశోధన అవకాశాలు అనే మూడు రోజుల వర్క్‌షాప్ ఆయన ప్రారంభించారు. విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచడానికి భారత ప్రభుత్వం వివిధ ప్రోత్సాహకాలను అందిస్తోందన్నారు. భారి వాహన తయారీ సంస్థలు ప్రస్తుతం విద్యుత్ వాహనాలు తయారీ పై దృష్టి కేంద్రీకరించారని తెలిపారు. అయితే విద్యుత్ వాహనాల వినియోగంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యల దృష్ట్యా పరిశోధనలకు అవకాశం ఉందన్నారు. గీతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్.ఆర్.ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ వాహనాల వినియోగం పెరిగితే కాలుష్య నియంత్రణతో పాటు చమురు వినియోగం పై బారం తగ్గుతుందన్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో విద్యుత్ వాహన తయారీ సంస్థలకు, వినియోగ దారులకు ప్రభుత్వం రాయితీలు ప్రకటించిన నేపద్యంలో రానున్న రోజులలో విద్యుత్ వాహనాల పరిశ్రమలకు డిమేండ్ ఏర్పాడుతుందన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌చార్జి ప్రిన్సపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు హజరై సొసైటీ ఆఫ్ అటోమోటివ్ ఇంజనీర్స్ తరుపున చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ వర్క్‌షాప్‌నకు ఇండస్ట్రియల్ డిజైన్ సెంటర్ డైరక్టర్ డాక్టర్ కె.మున్ని తో పాటు ఐఐటి మద్రాస్ ఇంజనీరింగ్ డిజైన్ విభాగం ప్రొఫెసర్ సి.ఎస్.శంకర్‌రామ్ రిసోర్స్ పర్సన్‌లుగా హజరై దిశ నిర్దేశం చేశారు. గీతంతో పాటు నగరంలోని ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన బిటెక్, ఎమ్‌టెక్ విద్యార్థులు, పరిశోధకులు, ఇంజనీరింగ్ అధ్యాపకులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఐఐటి పరిశోధకులను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ సన్మానించారు.

## రాష్ట్ర యువతలో నైపుణ్యాభివృద్ధిపై దృష్టి

### గీతం లో ఏపిఎస్ఎస్‌డిసి అధికారి



సాగర్‌నగర్ : రాష్ట్ర యువతలో నైపుణ్యాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని దీనికి సంబంధించి వివిధ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పోరేషన్ సీమన్స్-అసోసియేట్ ప్రాజెక్టు డైరక్టర్ ఏ.రవికుమార్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం, ఏపిఎస్ఎస్‌డిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న 6 రోజుల గూగుల్ యాండ్‌రాయిడ్ డవలపర్ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు.

మొబైల్ యాప్‌లను డిజైన్ చేయడం, యాప్ ద్వారా వ్యాపార ప్రయోజనాలను పొందడం, యాప్ ప్రోటో టైప్‌ల పై ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. దీని ద్వారా విద్యార్థులకు మిషన్ లెర్నింగ్, కృత్రిమ మేధ, కంప్యూటర్ దృష్టి, స్వరాన్ని గుర్తు పట్టి ఆదేశాలు అమలు చేయడం వంటి వాటిపై పరిజ్ఞానం పెరుగుతుందన్నారు.

గీతం కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి కె.తమ్మిరెడ్డి మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి గూగుల్ సర్టిఫీకేట్‌లను అందజేస్తామన్నారు.

భవిష్యత్‌లో ఇంజనీరింగ్ విద్యార్థులకు అప్లికేషన్ డవలప్‌మెంట్ ఆధారిత ఉద్యోగాలు ఎక్కువగా లభిస్తాయన్నారు. కార్యక్ర మంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసముపార్జనే ప్రధానం కావాలి



ఆంధ్ర విశ్వకళాపరిషత్‌: గురువారం ఆంధ్ర విశ్వవిద్యాలయం అకడమిక్ స్టాఫ్ కాలేజీ ఆధ్వర్యంలో ఇన్ సర్వీస్ డిగ్రీ, పీజీ అధ్యాపకులకు యూజీసీ నిబంధనల ప్రకారం మార్చి 12 నుండి నెలాఖరు వరకు ఒరియంటేషన్ తరగతులు, నైపుణ్య శిక్షణాకార్యక్రమాలను ప్రొఫెసర్ హెచ్ లజపతిరాయి, పూర్వ ఉపకులపతి, బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, శ్రీకాకుళం ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నిరంతర అధ్యయనంతో ఉపాధ్యాయులు తమ విజ్ఞాన్ని వృద్ధి చేసుకోవాలని, అలా అయినప్పుడే విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడం సాధ్యమవుతుందని, అన్నారు. టీచర్స్ తాము బోధించే అంశాలలో నిరంతరం వచ్చే మార్పులను గమనించాలని, తద్వారా భవిష్యత్తులో విస్తృతనాలెడ్జ్‌ను సాధించవచ్చు అని అన్నారు. విజ్ఞాన సముపార్జనలో ఉన్న అంతరాలు తగ్గించడానికి ఇలాంటి శిక్షణాకార్య క్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమానికి యూనివర్సిటీ అకాడమిక్ స్టాఫ్ కాలేజీ డైరెక్టర్ ప్రొఫెసర్ విశ్వనాధం అధ్యక్షత వహిస్తూ ప్రస్తుత ఓరియంటెషన్ ప్రోగ్రామ్ 382 వదని , అధ్యాపకులశీతా వినియోగించుకోవాలని కోరారు. ప్రొఫెసర్ చీఫ్యా పాల్ వందన సమర్పణ చేయగా వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన కాలేజీ యూనివర్సిటీ లెక్చరర్లు పాల్గొన్నారు.

## జోన్-1 (మధురవాడ) , భీమిలి జోన్ పరిధిలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం :- జివిఎంసికి జరుగుచున్న ఎన్నికల ఏర్పాట్లును పరిశీలించే నిమిత్తం కమిషనర్ పి.కోటేశ్వరరావు మధురవాడ మరియు భీమిలిజోన్‌ల యందు పర్యటించారు. సంబంధిత జోనల్ కమిషనర్లతో మాట్లాడి ఎన్నికల ఏర్పాట్లు గూర్చి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణ నిమిత్తం అందించిన స్టేషనరీ ఇతర మెటీరియల్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిటర్నింగు అధికారులతో కూడా మాట్లాడి వారికి కొన్ని సూచనలు చేశారు. ఎన్నికలు సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించడానికి ఓటర్లు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత జోనల్ కమిషనర్లు బి.రాము, కె.గోవిందరావు జోనల్ స్థాయి అధికారులు, వార్డు రిటర్నింగు అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధురవాడలో ఖరారుకాని అభ్యర్థుల జాబితా

- రసవత్తకరంగా మారిన మధురవాడ రాజకీయం
- అభ్యర్థుల ఎంపికలో తలలు పట్టుకుంటున్న నేతలు
- ఇరుపార్టీల అభ్యర్థుల ఎంపికపై 6 వార్డుల్లో ఉత్కంఠ
- రెబెల్స్‌ను బుజ్జగిస్తున్న ప్రధాన పార్టీలు
- రోజు రోజుకూ మారుతున్న సమీకరణలు
- చివరి దశకి చేరినా తేలని వైనం

మధురవాడ : విశాఖ జీవీఎంసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రేయా చివరి తేదీ రానే వస్తోంది. కానీ ఇంత వరకు మధురవాడ పరిధిలో ఉన్న వార్డుల్లో అభ్యర్థుల ఎంపిక పంచాయతీ తేలలేదు. కొన్ని వార్డుల్లో ప్రధాన పార్టీలు ఇంకా అభ్యర్థుల జాబితను విడుదల చేయకపోవటం అటు ఓటర్లకు,ఇటు నాయకులకు ఆశ్చర్యానికి గురిచేస్తుంది.ఎవరికీ సీట్ ఇవ్వాలా అని తలలు పట్టుకుంటున్నారు.అటు సామజిక సమీకరణ తో పాటు ఇటు ఓట్ల ప్రభంజనం ఎలా కొల్లగొట్టాలని ప్రధాన పార్టీలు చూస్తున్నట్టు కనిపిస్తోంది. ఇప్పటికే తెరపైకి టీడీపీ నుంచి మరియు వైస్సార్సీపీ నుంచి అభ్యర్థులు వచ్చిన సీటు ఎవరికీ ఇవ్వాలో తెలియక నాయకులు సతమతమవుతున్నారు. చివరికి ఏ వార్డు ఏ అభ్యర్థిని వరిస్తుందని ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.అయితే సీటు ఇక్కడ వార్డుల్లో వున్నా నాయకులకే కేటాయిస్తారా లేక బయట వాళ్లను వరిస్తుందా అన్న ఉత్కంఠం మరి కొన్ని గంటల్లో తెరపడే అవకాశం ఉంది.

**ఇరుపార్టీల అభ్యర్థుల ఎంపిక పై 6 వార్డులో ఉత్కంఠత..**

మంత్రి నియోజకవర్గం 6 వార్డులో వైకాపా సీటు విషయంలో ఇంకా ఉత్కంఠం సాగుతుంది. ఎవరకి వరిస్తుంద అన్న ఊహాగానాలు ఇక్కడ ఉన్న నాయకులకు టెన్షన్ తెప్పిస్తున్నాయి. అదే రీతిలో టిడిపి ఇంకా కొలిక్కి రాకపోవడంతో ఆ పార్టీ నేతలు సీటు ఎవరకి వరిస్తుందో అని ఎదురుచూస్తున్నారు. మంత్రి నియోజకవర్గంలో ఉన్న 6 వ వార్డులో సరైన అభ్యర్థిని నిలబెట్టేందుకు అభ్యర్థులను ఎంచుకోను పనిలో పడ్డారు. వైకాపా అభ్యర్థి కనకదుర్గ పేరు రావడంతో టీడీపీ ఇప్పుడు గట్టి ఆలోచనలో పడింది.అయితే గురువారం కూడా మహిళ నేత కనకదుర్గ కు వైకాపా నుండి సీటు విషయంలో ఇంకా పూర్తిగా స్పష్టత రాకపోవడంతో ఇటు టీడీపీ కూడా ఆలస్యం చేస్తుంది కాగా వైకాపా అభ్యర్థి ఎవరన్న తర్వాతే టిడిపి అభ్యర్థి ప్రకటిస్తారని టీడీపీ నాయకులు అంటున్నారు.

## జనసేన పార్టీ 7వ వార్డు అభ్యర్థిగా అమరావతి నాగోతి



మధురవాడః మహా విశాఖ జోన్-1లో ఎన్నికల నామినేషన్ల సందడి రెండవ రోజు సందడిగా జరిగింది. ఈ క్రమంలో 7వ వార్డు నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా అమరావతి నాగోతి, జనసేన పార్టీ భీమిలి సమన్వయకర్త డా. పంచకర్ల సందీప్ మరియు పార్టీ సీనియర్ నాయకులు ఎర్ని శ్రీను ఆధ్వర్యంలో గురువారం ఉదయం జోన్-1 కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసారు. నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ నాకు ఈ అవకాశం కల్పించినందుకు నేను పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు ఋణపడి ఉంటానని అన్నారు. నాకు ఓటు వేసి గెలిపిస్తే వార్డుల్లో వుండే ప్రతి సమస్యను తెలుసుకుని తీర్చేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. 7 వార్డు అధ్యక్షులు పిళ్ళా శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ సంతోష్ బరాటం, బీవీ కృష్ణయ్య, త్రినాధ్ పట్నాల, జగ్గుపిల్లి నాని, నర్సినాయుడు, చిన్న, సంతోష్ నాయుడు, బీజేపీ 7 వ వార్డు ప్రెసిడెంట్ గండికోటి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 53వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా షేక్ షాను



కంచరపాలెం : జీవీఎంసీ 53వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి గా వార్డు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గురువారం ఉదయం నామినేషన్ వేశారు. ఈమేరకు మర్రిపాలెం మస్జిద్ వీధి వద్ద నుండి వార్డు ప్రజలతో ర్యాలీగా వెళ్ళి జ్ఞానపురం జివిఎంసి జోన్ -4 కార్యలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ సమర్పించారు . ఈసందర్భంగా ఆమే మాట్లడుతూ కాంగ్రెస్ పార్టీ తన సేవలను గుర్తించి అవకాశం కల్పించినందుకు పార్టీ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో దాసు , బుకారీ పెద్ద సంక్యలో ముస్లిం మహిళలు పాల్గున్నారు.

## అవినీతిరహిత సమాజ స్థాపనే వైకాపా ధ్యేయం

తాడేపల్లి: ఎన్నో పోరాటలు చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకుడిగా ఎదిగారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయనతో పాటు లక్ష్మీపార్వతి, ఎంవీఎస్ నాగిరెడ్డి కేక్ కట్ చేసి శుభాభినందనలు తెలిపారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజల పక్షమని తెలిపారు. ప్రజలతో మమేకమైన రాజకీయాలే తమకు తెలుసునని పేర్కొన్నారు. అవినీతిరహిత సమాజం కోసం పాటు పడుతున్నామని చెప్పారు.

**చంద్రబాబు డ్రామాలు..**

టీడీపీని డ్రామాల పార్టీగా సజ్జల రామకృష్ణారెడ్డి అభివర్ణించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలన్నదే చంద్రబాబు కుట్ర అని మండిపడ్డారు. బుద్ధా వెంకన్న, బోండా ఉమాలను మాచర్ల ఎందుకు వెళ్ళారని ఆయన ప్రశ్నించారు. టీడీపీ నేతలు కావాలనే గొడవలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. డీజీపీ ఆఫీస్ ముందు చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. గతంలో అంబటి, ముస్తఫాను హత్య చేసేందుకు టీడీపీ నేతలు ప్రయత్నించారని ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధించిందని మండిపడ్డారు. చంద్రబాబు ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా సంయమనంతో వ్యవహరించామని పేర్కొన్నారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా**

మధురవాడ బ్రాంచి విశాఖపట్నం-41,
ఫోన్. నెం : 0891-270188, 7995565145

ఈ క్రింది ఖాతాదారులు మా బ్యాంక్‌లో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి, ఋణము పొంది ఎన్ని సార్లు నోటీసులు పంపినను వారి నుండి ఏ విధమైన సమాధానం రాని కారణంగా వారి యొక్క నగలును **తేది. 27.03.2020 (శుక్రవారం)** ఉదయం 11 గం॥లకు బ్రాంచి ఆవరణలో వేలం వేయబడునని తెలియజేయడమైనది.

| ఖాతాదారుని పేరు / చిరునామా | ఖాతా నెం | స్థూల బరువు గ్రా॥లలో |
|---|---|---|
| శ్రీమతి నాయన కనకమహాలక్ష్మి డి.నెం. 19-211, స్వతంత్ర్య నగర్, మధురవాడ, విశాఖపట్నం | 45200600000757 | 67.93 |
| శ్రీ అల్లు శ్రీకాంత్, తండ్రి. ఎ. రామునాయుడు (లేటు), హెచ్.నెం. 743ఎ, నాయుడు వీధి, కవురుపల్లి, మక్కువ, విజయనగరం | 45200600001081 | 6.2 |

**షరతులు, నిబంధనలు : 1)** హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. **2)** నగల బరువునకు, నాణ్యతకు బ్యాంక్ వారి పూచీ ఏమాత్రం లేదు. **3)** ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గాని, వాయిదా వేయుటకు గాని, వేలం ఆపుటకు గాని, రద్దు చేయుటకు గాని, బ్యాంక్ వారికి పూర్తి అధికారం కలదు. **4)** ఈ ఖాతాదారుల్లో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. **5)** అప్పు వసూలు నోటీసులు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను.

తేది : 11.03.2020
స్థలం : విశాఖపట్నం


## భీమిలి జీవీఎంసీలో ప్రారంభమైన నామినేషన్లు



భీమునిపట్నం : భీమిలి జీవిఎంసిలో ఎన్నికల నామినేషన్లు ప్రక్రియ బుధవారం ప్రారంభం అయినప్పటికి గురువారం నామినేషన్లు 9 దాఖలయ్యాయి. ప్రధాన పార్టీ అధికార పార్టీ అయిన వై ఎస్సార్ పార్టీ- 3, టిడిపి పార్టీ-2, జనసేన-1 ,బిజెపి-1,కాంగ్రెస్-1,ఇండిపెండెంట్-1 నామినేషన్లు దాఖలు చేశారు. వైఎస్సార్ పార్టీ కి 2,3,4 వార్డుల అభ్యర్థులుగా శిల్ల సరళారాణి, మైలపల్లి భారతి, దౌలపల్లి ఏడుకొండలరావు( కొండబాబు) లు నామినేషన్లు వేయగా, టిడిపి అభ్యర్థులు రెండవ వార్డ్ గాడు చిన్ని కుమారి, నాలుగవ వార్డ్ గరికిన ఎల్లయ్య (కింగ్ )లు , కాంగ్రెస్ పార్టీ నుండి నాలుగవ వార్డ్ అభ్యర్థి గా చొక్కా నర్సమ్మ జనసేన పార్టీ నుండి 1వ వార్డు అభ్యర్థి గా పరిమి భువనేశ్వరి, బీజేపీ 2వవార్డు అభ్యర్థిగా గనివాడ పార్వతి, 3వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా కంటుభుక్త సునీత నామినేషన్లు వేశారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి త్రినాధస్వామి , సహాయ రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసరావు లు నామినేషన్ పత్రాలు స్వీకరించారు.

## జివిఎంసికి రెండవరోజు దాఖలైన నామినేషన్లు

విశాఖపట్నం: జివిఎంసికి ఈ నెలలో జరుగబోయే ఎన్నికలకు సంబంధించి రెండవ రోజైన తే.12న 84 వార్డులలో 308 మంది ఆసక్తి గల అభ్యర్డులు నుండి నామినేషన్లు సంబంధిత వార్డు రిటర్నింగు ఆధికారులు నామినేషను పత్రాలు స్వీకరించారని తెలియచేసియున్నారు. నామినేషన్ పత్రాలు స్వీకరించుటకు గాను దీ ఆఖరి రోజుగా జివిఎంసి కమిషనర్ వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# విజయభాను సంపాదకీయం

## సంక్షోభంలో యస్ బ్యాంక్

ఆర్బీఐ అనుమతితో వెలుస్తున్న బ్యాంకులు ప్రజల సొమ్ముకు కాపలాదారులుగా, రక్షకులుగా వ్యవహరించాలి. కానీ యెస్ బ్యాంక్ వ్యవస్థాపకుడైన రాణాకపూర్ నిర్వహణ కార్యకలాపాలన్నీ లోపభూయిష్టంగా ఉన్నాయి. బ్యాంకులోని సొమ్మంతా తనదే అన్నట్లుగా వివిధ పేర్లతో ఉన్న 40 సొంత సంస్థల్లోకి మళ్లించాడు. నిబంధనలన్నీ తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా రుణాలిచ్చాడు. దీంతో మొండిబకాయిలు వేల కోట్లలో పేరుకొని పోయాయి. నిరర్థక ఆస్తులు తడిసి మోపెడయ్యాయి. పంజాబ్ మహారాష్ట్ర సహకార బ్యాంక్ (పీఎంసీ) కుంభకోణం మర్చిపోకముందే తాజాగా యెస్ బ్యాంక్ సంక్షోభంలో కూరుకుపోయింది. దేశంలోని అతిపెద్ద ప్రైవేటు రంగ బ్యాంకుల్లో నాలుగోదైన యెస్ బ్యాంకు బోర్డు తిప్పేసే పరిస్థితి రావటంతో ఖాతాదారులలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. మొత్తంగా బ్యాంకింగ్ రంగంపైనే ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లే దుస్థితి ఏర్పడింది. యెస్ బ్యాంక్ నిర్వహణ తీరుపై రెండేండ్లుగా ప్రజల్లో అనేక అనుమానాలు ఏర్పడ్డాయి. మొండి బకాయిలు పేరుకుపోవడంతో యెస్ బ్యాంక్ కుదేలైంది. బ్యాంకులపై ఎనలేని విశ్వాసంతో తమ కష్టార్జితాన్ని పొదుపు రూపంలో, డిపాజిట్ల రూపంలో ప్రజలు జమ చేసుకుంటారు. పిల్లల వివాహాల కోసమో, చదువుల కోసమో, అత్యవసరాల్లో ఆసరాగా ఉంటుందనో బ్యాంకుల్లో దాచుకుంటారు. ఆ సొమ్ము రాత్రికిరాత్రి ఆవిరైపోతుంటే పకడ్బందీగా ఏటా నిర్వహిస్తున్నామంటున్న ఆడిట్‌లు, రిజర్వ్ బ్యాంక్ పర్యవేక్షణ ప్రశ్నార్థకంగా మిగులుతున్నాయి. ఎప్పటికప్పుడు తప్పుడు లెక్కలతో కాలం గడుపుతూ, బ్యాంకు నిర్వహణలో అవకతవకలకు పాల్పడుతున్న తీరుపై ఈడీ ఉచ్చు బిగించటంతో యెస్ బ్యాంక్ బాగోతం బయటపడింది. నష్ట నివారణ కోసం అని ఆర్బీఐ ముం దుకువచ్చి డిపాజిట్‌దారులకు భరోసానివ్వటం ఆహ్వానించదగినదే అయినా, ఇలా ఒకదాని తర్వా త ఒకటిగా బ్యాంకులు సంక్షో భంలో కూరుకుపోవటాన్ని నిలువరించలేమా అన్నది ప్రశ్న! ఆర్బీఐ అనుమతితో వెలుస్తున్న బ్యాంకులు ప్రజల సొమ్ముకు కాపలాదారులుగా, రక్షకులుగా వ్యవహరించాలి. కానీ యెస్ బ్యాంక్ వ్యవస్థాపకుడైన రాణాకపూర్ నిర్వహణ కార్యకలాపాలన్నీ లోపభూయిష్టంగా ఉన్నాయి. బ్యాంకులోని సొమ్మంతా తనదే అన్నట్లుగా వివిధ పేర్లతో ఉన్న 40 సొంత సంస్థల్లోకి మళ్లించాడు. నిబంధనలన్నీ తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా రుణాలిచ్చాడు. దీంతో మొండిబకాయిలు వేల కోట్ల లో పేరుకొనిపోయాయి. నిరర్థక ఆస్తులు తడిసిమోపెడయ్యాయి. నిబంధనల ప్రకారం డిపాజిట్‌దారులకు సొమ్ము చెల్లించలేని స్థితి ఏర్పడిం ది. బ్యాంక్ దుస్థితిని పసిగట్టడం వల్ల కావచ్చు, నిరుడు మార్చి-సెప్టెంబర్ మధ్యకాలంలో ఏకంగా 18 వేల కోట్లకు పైగా డిపాజిట్లకు రెక్కలొచ్చాయి. ఈ క్రమంలో బ్యాంక్ నిర్వహణలో చెప్పినవన్నీ కాకిలెక్కలేనని తేలింది. 2017లో బ్యాంకుకు ఉన్న నిరర్థక ఆస్తుల విలువ రెండు వేల కోట్లని చెప్పినా, అది వాస్తవంగా 8 వేల కోట్లని ఆర్బీఐ లెక్కగట్టింది. అలాగే 2019లోనూ నిరర్థక ఆస్తులు 7,883 కోట్లు అని తెలిపినా, అవి 11,160 కోట్లని ఆర్బీఐ తేల్చింది. అర్హత లేకున్నా ఆశ్రితులకు లెక్కలేకుండా రుణా లు ఇవ్వటంతో మొండి బకాయిలు మోయలేని భారంగా మారాయి. రుణభారం యెస్ బ్యాంక్ పుట్టిముంచుతుందని 2015లోనే యూబీఎస్ హెచ్చరించింది. బ్యాంక్ వ్యవహారాలపై సెబీకి కూడా ఫిర్యాదులు అందాయి. ఆర్‌బీఐ, కేంద్ర ఆర్థికసంస్థలు చర్యలకు ఉపక్రమించే లోపే యెస్ బ్యాంక్ వ్యవహారం రోడ్డున పడింది. ఖాతాదారులను ఆదుకునేందుకు ఆర్బీఐ ముందుకువచ్చి నగదు ఉపసంహరణకు నెలకు 50 వేల పరిమితి విధించింది. ప్రజల సొమ్మును ప్రైవేటు సంస్థలు ఇష్టారాజ్యంగా బుక్కితే, ప్రజలను ఆదుకునేందు కు ప్రభుత్వసంస్థల నుంచి నిధులు వెచ్చించటం పట్లా విమర్శలున్నాయి. ప్రభుత్వ సంస్థలు నష్టపోతే, దేశంలోని కుబేరులైన వారు ఆదుకున్న దాఖలాలు ఏనాడూ లేవు. సాధారణంగా ప్రైవేటు సంస్థలు సత్వర సేవలు అందిస్తూ, పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రజల మన్ననలు పొందుతాయనీ, ప్రభుత్వ సంస్థలు అలసత్వానికి ప్రతీకగా నిలుస్తూ పౌరసేవలు అందించటంలో నిర్లక్ష్యంగా ఉంటాయనీ ప్రచారంలో ఉన్నది. కానీ గత కొన్నేండ్లుగా దేశంలో ప్రైవేటు బ్యాంకుల తీరు ఇందుకు విరుద్ధంగా ఉన్నది. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసి దర్జా చేసిన ఉదంతాలే ఎక్కువ. దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థ గత కొన్నేండ్లుగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులన్నీ మొండి బకాయిలు, నిరర్థక ఆస్తులతో సతమతమవుతున్నాయి. బ్యాంకుల దగ్గర రుణాలు తీసుకున్న బడాబాబులు ఉద్దేశపూర్వకంగా ఎగవేస్తున్నారు.

## భారీగా తరలివచ్చిన టీడీపీ అభిమానుల తోడుగా పి.వి.నరసింహం నామినేషన్



సింహాచలం : 98వ వార్డు తెలుగు దేశం పార్టీ తరపున పిసిని వరహానరసింహం అశేష తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తోడు రాగా గురువారం నాడు

కార్పొరేటర్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ముందుగా సింహాద్రి నాథున్ని దర్శించుకొని నామినేషన్ పత్రాలు స్వామి చెంత ఉంచి ఆలయంలో నామినేషన్ నింపి అప్పన్న ఆశీర్వాదంతో కొండ దిగువ గణపతి ఆలయం దర్శించి తొలిపావంచ వద్ద పూజలు చేసి టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ ఆశీర్వాదాల తో ఊరేగింపు గా బయలుదేరారు.

ఈ ఊరేగింపులో తెలుగు తమ్ముళ్లు ఆడపడుచులు భారీగా హాజరై పార్టీ పైన పీవీ పైన ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు ఈ సంధర్భంగా భారీ ర్యాలీ చేపట్టారు అనంతరం వేపగుంట జోనల్ కార్యా లయంలోనామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా పీ వీ మాట్లాడుతూ గత దశాబ్దం పైగా పార్టీలో ఉండి పార్టీకి ఎన్నో ఎన్నికలలో గెలుపునకు విశేష కృషి చేశానని మీరందరూ నాకు వక అవకాశం కల్పించాలని తద్వారా శక్తివంచన లేకుండా మీకు అన్నివేళలా అందు బాటులో ఉంటానని మీరందరూ అఖండ విజయంతో గెల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు రౌతు రాంబాబు ,గుసిడి బాబు, లండ రమణ,పంచదార్ల శ్రీను చీర కృష్ణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతిదేహం లభ్యం

మధురవాడ : మహా విశాఖ 5 వార్డు పరిధి శివశక్తి నగర్ నుంచి నగరంపాలెంకు వెళ్లే దారిలో అనుమానాస్పదం గా ఒక గుర్తు తెలియని మృతదేహం పడి వుందన్నా సమాచారం ఆలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది. పీఎంపాలెం పోలీసులు తెలిపిన వివరలప్రకారం ఈ ఘటన జరిగి సుమారు 7 నుంచి 10 రోజులు అయి వుంటాదని, మృతదేహం దుర్వాసన రావడంతో స్థానికులు పసిగట్టి పోలీస్ స్టేషన్ కు పిర్యాదు చేసారని తెలిపారు.

సంఘటన స్థలానికి ఎస్ ఐ హరికృష్ణ చేరుకొని మగ శవం గా గుర్తించి సుమారు 60 సంవత్సరాలు వుంటాయని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతున్నామని తెలిపారు.

## 38వ వార్డు టీడీపీ కార్పొరేట్ మహిళా అభ్యర్థిగా గోడి విజయలక్ష్మి నామినేషన్



**గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ పత్రాలను దాఖలు చేయడానికి ఇంకా రెండు రోజులు గడువు కావడంతో గురువారం 500 కార్యకర్తలతో భారీగా ర్యాలీగా తరలివచ్చి ఎన్నికల్లో పోటీ చేయుటకు జివియంసి 38వవార్డు టీడీపీ నుంచి మహిళా అభ్యర్థిగా గోడి విజయలక్ష్మి బరిలోకి దిగారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.**

## సత్యదేవుని సన్నిధిలో వైభవంగా మహావైకుంఠనారాయణ యాగం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం వారి ఆద్వర్యంలో శ్రీ సత్యదేవుని సన్నిధి నందు సుమారు రూ.50 లక్షల వ్యయంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చతుర్వేద హవన సహిత పంచాయతన పూర్వక మహావైకుంఠ నారాయణ యాగం రెండవ రోజు కూడా పండితులు,ఋత్వికులచే ఘనంగా నిర్వహించారు.రత్నగిరి అంతా వేదఘోషతో పులకించింది.ఈ మహావైకుంఠనారాయణ యాగం లో ఒక్కో వేద మంత్రం వల్ల సకల దోషాలు తొలగి కోరిన కోర్కెలు నెరవేరడమే కాకుండా మనో బలం సిద్ధిస్తుందని పండితులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా శ్రీ సత్యదేవుని ఆలయం 139 సంవత్సరములలో వెయ్యేళ్ళ కీర్తిని ఆర్జించినదంటే శ్రీ స్వామివారి యంత్రాలయంలో మహావైకుంఠనారాయణ యంత్ర ప్రతిష్ట మహిమేనని పండితులు పేర్కొంటారు.అంతటి మహిమ గల మహావైకుంఠనారాయణ యాగం నిర్వహించుకొనేందుకు భక్తులు ఆశక్తి చూపుతున్నారు.ఈ మహావైకుంఠనారాయణ యుగంలో అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహావైకుంఠనారాయణ యాగంనిర్వహణకు రూ.2 లక్షల విరాళం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి సన్నిధి నందు నిర్వహించబడుతున్న మహావైకుంఠనారాయణ యాగం నిమిత్తం విజయవాడ కు చెందిన రావడ.చిరంజీవి రాజు రూ.2,00,000/- లు విరాళము ఇచ్చి గురువారం శ్రీ స్వామివారి యాగం నందు పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వేంద్ర. త్రినాధరావు ఘనంగా సత్కరించారు.

## సత్యదేవుని సన్నిధిలో ధూళిపాళ మహాదేవ మణి ప్రత్యేక పూజలు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యదేవుని సన్నిధిలో జరుగుచున్న మహావై కుంఠనారాయణ యాగం నిర్వహణకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ధూళిపాళ.మహాదేవమణి శ్రీ స్వామివార్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయనను దేవస్థానం ఆలయ ఈవో వి.త్రినాధరావు,ఏసి రమేష్ బాబు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్,వేద పండితులు గొల్లపూడి.సుబ్రహ్మణ్య ఘనాపాఠి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ముఖ్యమంత్రి బూర్గుల జయంతి (మార్చి 13)

నాటి హైదరాబాద్ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పద్దతుల్లో ఎన్నికైన తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామృష్ణారావు. ఈ రోజున 1899 మహబూబ్ నగర్ జిల్లా షాద్ నగర్ తాలూకా లో మొఖసాధారు కుటుంబం లో జన్మించారు. అక్కన్న, మాదన్న ల తర్వాత హైదరాబాద్ లో ప్రథామాంధ్ర ప్రధాన మంత్రి ఆయన. నగరంలోని దర్మవంత్ స్కూల్ లో పాటశాల విద్య, నిజం కళాశాలల్లో కళాశాల విద్య, పుణె లో వకీలు కోర్సు పూర్తిచేశారు. అనంతరం న్యాయవాదిగా ప్రాక్టీసు. 1938 నుండి 1956 వరకు కాంగ్రెస్ లో చురుకైన పాత్ర పోషించారు. 195052 లో రెవెన్యూ, విద్యా శాఖ మంత్రిగా పనిచేశారు. అనంతరం ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన కాలం లోనే భూకమతాలపైపై కుటుంబం గరిష్ట పరిమితి విధించడం జరిగింది. భారత దేశంలో ఈ పరిమితి విధించింది తొలిసారిగా రామకృష్ణారావు ప్రభుత్వమే. రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు ఆచార్య వినోబా భావే ప్రారంభించిన భూదానోద్యమానికి ప్రత్యేక నిబంధనలు సిద్ధం చేయడం ద్వారా, చట్టబద్ధమైన స్థాయి కల్పించారు. ఆయన ఎన్ని విప్లవాత్మకమైన మార్పులు ప్రవేశ పెట్టారు. తెలంగాణ రైతాంగానికి ఆయన చేసిన సేవలు మరుపురానివి. ఆయన బహుభాషా ప్రవీణుడు. ఊర్థు,హిందీ, ఆంగ్లం, పర్షియన్, సంస్కృత భాషల్లో మంచి ప్రవేశం ఉంది. అంతేకాక శాసన సభలో ఎవరు ఏ భాషల్లో ప్రశ్నిస్తే ఆ భాషలో సమాధానం చెప్పేవారు. తన ముఖ్యమంత్రి పదవి పోతుందని తెలిసినా ఆంధ్ర ప్రదేశ్ అవతరణకు కృషి చేసిన వారిలో బూర్గుల ఒకరు. అనంతరం ఆయన ఉత్తర ప్రదేశ్, కేరళ లో గవర్నర్ గా పనిచేశారు. రామకృష్ణారావు ఇంటి పేరు పల్లం రాజు అయితే పుణె లో న్యాయశాస్త్రం చదివే రోజుల్లో రామకృష్ణారావు బూర్గుల అయ్యారు. క్రమేపీ బూర్గుల రామకృష్ణారావు అయ్యారు. ఇంతకూ ఆయన జన్మించిన గ్రామం బూర్గుల. మేధావి, కవి, స్వాతంత్ర్య సమరయోధుడు బూర్గుల రామకృష్ణ రావు చిరస్మరణీయులు.

# కిడ్నీవ్యాధి నిర్మూలనకు సహకరించాలి

## ఉప కులపతి డా. కూన రాంజీ వెల్లడి

శ్రీకాకుళం: కిడ్నీవ్యాధి నిర్మూలనకు జిల్లాలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉప కులపతి డా. కూన రాంజీ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో జెమ్స్, జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ మరియు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వ విద్యాలయం ఉప కులపతి డా. కూన రాంజీ ముఖ్య అతిథిగా పాల్గొని పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీలో పాల్గొని బెలూన్లు వదలి మానవహారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ మూత్రపిండాల వ్యాధి ప్రపంచాన్నే పట్టి పీడిస్తుందని, దీనికి మన ఆహారపు అలవాట్లే కారణమని చెప్పారు. కొద్దిపాటి మేళకువలతో కిడ్నీని పదిలంగా ఉంచుకోవచ్చని ఆయన సూచించారు. సామాజిక భాద్యతలో భాగంగా తమ కళాశాల విద్యార్థులు 72 గ్రామాలను దత్తత తీసుకున్నారని, ఆ గ్రామాల్లో విద్యార్థులు పర్యటించి సమస్యలకు పరిష్కారాన్ని చూపుతారని తెలిపారు. అందులో భాగంగా ఉద్దానం ప్రాంతంలోని రెండు గ్రామాలను కూడా దత్తత తీసుకోవడం జరిగిందని, అక్కడ కిడ్నీ వ్యాధికి గల కారణాలపై అధ్యయనం చేయడం జరిగిందని వివరించారు. అక్కడ ప్రజలు తీసుకొనే తాగునీరు, ఆహారపు అలవాట్లే కిడ్నీ వ్యాధికి మూలకారణమని తమ విద్యార్థుల పరిశోధనలో వెల్లడైనట్లు ఆయన వివరించారు. ప్రపంచవ్యాప్తంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువయ్యారని, 40 శాతం మంది ప్రజలు ఈ వ్యాధితో బాధపడుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయని చెప్పారు. ప్రపంచంలో ఉద్దానం ప్రాంతం 5వ స్థానంలో ఉందని, ఇది బాధకరమైన విషయం అని అన్నారు. సకాలంలో ఆహారం, తాగునీరు తీసుకుంటూ, వ్యాయామం చేయడం వలన ఆ వ్యాధిని నిర్మూలించవచ్చని సూచించారు. అంతేకాకుండా ఈ రోజుల్లో కిడ్నీ వ్యాధి నిర్మూలనకు మందులు కూడా అందుబాటులో ఉన్నాయని వాటిని వాడటం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు. తొలుత ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జెమ్స్ ఆసుపత్రి డైరక్టర్ డా. కె.సుధీర్ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి జీవితంలో మూడు మూలాలు ఉంటాయని అందులో గుండె, మెదడు, మూత్రపిండాలు అని చెప్పారు. గుండె, మెదడుకు సంబంధించి ఏ విధమైన జాగ్రత్తలు పాటిస్తున్నామో, అదేవిధంగా కిడ్నీకి కూడా కొద్దిపాటి మెళకువలు పాటించడం వలన పదిలంగా ఉంటుందని చెప్పారు. వ్యాయామం, ఆహారపు అలవాట్లు మార్చుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు భయపడాల్సిన అవసరంలేదని, నేడు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. మూత్రపిండాల మార్పిడి కూడా జిల్లాలో జెమ్స్ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని, ఇప్పటివరకు 12 మందికి మార్పిడి చేశామని, వారంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెఫ్రాలజిస్ట్ డా. కె.విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఒక అంశంతో ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ ఏడాదిలో కిడ్నీ వ్యాధి మూలాలు, నిరోధంపై విస్తృతస్థాయిలో ప్రచారం చేయాల్సి ఉందన్నారు. కిడ్నీ వ్యాధికి అయిదు రకాల స్టేజ్ లు ఉంటాయని, అందులోని మొదటి మూడు స్టేజ్ ల వరకు ప్రమాదం ఏమిలేదని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం మంది ప్రజలు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని, దీనికి కారణం ఆహారపు అలవాట్లు, తాగునీరే కారణమని చెప్పారు. ముఖ్యంగా ఒబేసిటీ, షుగర్, బి.పి వంటి వాటిని నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. ఇందుకు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవరసం ఉందన్నారు.

ఇంటర్నేషనల్ స్టార్ వాకర్స్ క్లబ్ సమన్వయకర్త శాసపు జోగినాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం కిడ్నీ వ్యాధిగ్రస్తుల కొరకు అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అందులో భాగంగా జిల్లాలోని 150 గ్రామాలకు ఆర్.ఓ ప్లాంట్లు నెలకొల్పి సురక్షిత తాగునీటిని అందించడం, డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు, ఉచిత మందుల పంపిణీ, పింఛన్లు వంటి అనేక కార్యక్రమాలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. వ్యాధి వచ్చిన తరువాత చికిత్స తీసుకోవడం కంటే ముందే జాగ్రత్తలు వహించడం ద్వారా దీన్ని పూర్తిగా నిర్మూలించవచ్చని చెప్పారు. ఇందుకు ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి యల్.రమేష్, జిల్లా చీఫ్ కోచ్ బి.శ్రీనివాస కుమార్, డా. యోగేష్, డా. రమణ, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్ నాయుడు, ఇంటర్నేషనల్ స్టార్ వాకర్స్ క్లబ్ పూర్వపు గవర్నర్ జి.ఇందిరాప్రసాద్, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**FINANCE**
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

**CHANGE OF NAME**
I, KANDASWAMY SUBRAMANI (Old name) S/o.Kandasamy Gounder R/o.D.No 9-9-80, Near Bank of india,Jogavani palem, Gajuwaka, VISAKHAPATNAM-Dist. Changing my name from KANDASWAMY SUBRAMANI(Old name) to KANDASAMY SUBRAMANI (NEW NAME), henceforth I am being called as KANDASAMY SUBRAMANI (NEW NAME) for all purposes.

# స్వయంభూ గౌరీశ్వరస్వామి హుండీ లెక్కింపు



చోడవరం : పట్టణం లోని స్వయంభూ గౌరీశ్వర స్వామి హుండీని గురు వారం అధికారులు లెక్కించారు. మొత్తం మూడు నెలలకు 1లక్షా, 62 వేల 118 రూపా యల నగదు హుండీ ఆదాయం వచ్చినట్లు దేవా దాయశాఖ ఇనస్పెక్టర్ వి.శ్రీనివాసరాజు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి ఎన్.ఎల్. న్శాస్త్రి, ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతిరావు, శ్రీనివాస్, శ్రీహరి సేవకులు తది తరులు పాల్గొన్నారు.

# చోడవరం ఎంపీటీసీ స్థానాలకు 135 నామినేషన్లు

చోడవరం : మండలం లోని 25 ఎం.పీ.టీ.సీల స్థానాలకు బుధవారం ఆఖరి రోజుకు 135 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.వెంక టేశ్వర రావు తెలిపారు. అధికార వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా 72 నామినేషన్లు దాఖలు కాగా, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి 57, జనసేనా పార్టీకి 3, ఇండిపెండెంట్‌గా మరొక మూడు నామినేషన్లు దాఖ లైనట్లు తెలిపారు. సమర్పిం చిన నామినేషన్లు పరిశీలి స్తున్నట్టు ఆయన తెలిపారు.



ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేస్తున్న అంభేరుపురం వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థిని శరగడం లక్ష్మి

**ప్రకటన**

లోకులు యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు గొల్లపల్లి జగన్నాయకులు S/o. గరికన్న, ఖరవేళ్ నగర్, కొత్తపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం గారు యిచ్చిన బోగాట్ట మేరకు నా క్లయింటు బైక్ మీద యింటి నుండి బాజీ జంక్షన్ వెళ్తుండగా తే 02-03-2020దీన యింటి దస్తావేజు 30.1599/1999. SRO, గోపాలపట్నం గల డాక్యుమెంటు పోయినవి. సదరు డాక్యుమెంటు ఎవ్వరికైనా దొరికిన యెడల యీ క్రింది అడ్రసుకు అందించగలరని యావన్మందికి కోరడమైనది. సదరు డాక్యుమెంటు అందజేసిన వారికి తగిన బహుమతి అందించబడును.

విశాఖపట్నం
12-03-2020

G.T.V.Malleswara Rao &
G.Narasinga Rao
Advocates
D.No.26-1-91/B
Near Durgalamma Temple
Visakhapatnam-1

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.520/2019**

**Between :**
State Bank of India, SARW, RACPC-1
A.O : Balaji Nagar, Siripuran Jn., Visakhapatnam,
Rep. by its Manager ...Plaintiff
**And**
Sri Mopada Swami Naidu . ..Defendant

**SUMMONS**

**To,**
**The Defendant :**
**Sri Mopada Swami Naidu,** W/o.M. Musali Naidu, Hindu, aged about 58 years, R/at Plot No. 52, Uma Nilayam, Sector-52, MVP Colony, Visakhapatnam-17.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **27-03-2020** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **27-03-2020 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

**S. SUDHEER REDDY**
Advocate,
Visakhapatnam.
**Cell : 9440436407**

# మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ ఏర్పాట్ల పరిశీలన



పెద్దాపురం : మున్సిపాలిటీ ఎన్నికల నామి నేషన్ల స్వీకరణ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల పరిశీలకులు హెచ్.అరుణ్ కుమార్ గురువారం వార్డు కౌన్సిలర్ల నామినేషన్లు స్వీకరిస్తున్న బచ్చు గురుమూర్తి మెమోరియల్ హాలును పరిశీ లించారు.ఈ పరిశీలనలో పట్టణంలోని వార్డుల సంఖ్య,మొత్తం ఓటర్లు,పోలింగ్ బూత్ లు,బూత్ లలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు తదితర అంశాలపై అసిస్టెంట్ ఎలక్షన్ అదారిటీ మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ పరిశీలనకు ముందు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో కూడా మండల రిటర్నింగ్ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఏ.రమణారెడ్డిలతో ఎంపిటిసి ఎన్నికల నిర్వహణపై చర్చించడం జరిగింది.ఎన్నికల కమిషన్ సూచించిన నియమ నిబంధనలకు లోబడి అందరూ పనిచేయాలని అధికారులకు సూచించారు.

# మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముప్పన శ్యామలాంభ నామినేషన్ దాఖలు



పెద్దాపురం : రానున్న మున్సిపల్ ఎన్నికలకు 23వవార్డు నుండి (బిసి జనరల్) కౌన్సిలర్ అభ్య ర్థిగా ముప్పన శ్యామలాంభ, వైఫ్ ఆఫ్ వీర్రాజు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. గతంలో శ్యామలాంభ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ప్రజలకు సేవలందించారు. ప్రస్తుతం వైసీపీ పార్టీ అభ్యర్థిగా 23వవార్డు కౌన్సిల్‌కు పోటీ చేయ డానికి నామినేషన్ దాఖలు చేశారు. భర్త ముప్పన వీర్రాజు ఆప్‌కో డైరెక్టర్‌గా బాధ్యతలు వహించారు. మరియు వైయస్ఆర్ సీపీలో లీడరుగా వున్నారు.

# కోలపర్తి కష్టానికి దక్కిన గౌరవం



అనకాపల్లి : బిజేపీ అనకాపల్లి పట్టణ అధ్యక్షుడు కోలపర్తి శ్రీనివాసరావు పార్టీ ఉన్నతికోసం పడిన కష్టానికి పార్టీ పెద్దలు ఉన్నంతలో తగిన ప్రతిఫలం చూపించారు. జీవిఎంసీ అనకాపల్లి జోన్ 84 వ వార్డు కార్పోరేటర్ అభ్యర్థిగా పోటీ చేయడానికి ఆయనకు అవకాశం కల్పించారు. అయితే రిజర్వేషన్ దృష్ట్యా ఆ విభాగం మహిళలకు కేటాయించిన నేపద్యంలో శ్రీనివాసరావుకు బదులుగా అతని సతీమణి కోలపర్తి అరుణ కుమారికి అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేయగా పార్టీ అదిష్టానం అంగీకరించింది. శుక్రవారం నాడు నామినేషన్ కార్యక్రమానకి బాజాపా పెద్దలతో, మిత్రపక్షం అయిన జనసేన నుంచి కూడా పెద్ద సంఖ్యలో శ్రేణులు తరలివస్తారని, అంచనా ఉంది. ఇకపోతే శ్రీనివాసరావు రాజకీయాలకు బయట వివాద రహితుడిగా అన్ని వర్గాల మనిషిగా అక్కడ పేరుగానించారు. ఇది ఆయన ఎలాంటి పదవి అధికారం లేనప్పుడే తన ఉన్నత వ్యక్తిత్వంలో సంపాదించుకున్న పేరు గనుక ఈ ఎన్నికలలో అది చాలా వరకు ఉపయోగపడి ఆయన సతీమణి విజయానికి దోహదపడే అవకాశం ఉంది.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలి

## నర్సీపట్నం ఏఎస్పీ రిషాంత్‌రెడ్డి



మాట్లాడుతున్న ఏఎస్పీ రిషాంత్‌రెడ్డి

నర్సీపట్నం : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ ఖచ్చితంగా పాటించాలని నర్సీపట్నం ఏఎస్పీ వై.రిషాంత్‌రెడ్డి సూచించారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకర్లతో సమావేశమై మాట్లాడారు. ఎటువంటి అల్లర్లు, తగువులకు కారణమైన ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. ఇప్పటికే నర్సీపట్నం మున్సిపాలిటీలో 84 నామినేషన్లు దాఖలయ్యాయని, వాటి సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ ఎన్నికలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. అభ్యర్ధిగానీ, అతని సంబంధీకులు గానీ డబ్బు, మద్యం పంపిణీ చేసినట్లు అయితే మూడేళ్లు జైలు శిక్ష ఉంటుందన్నారు. ఇప్పటి వరకు 1271 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. నాటు సారా అమ్మకాలు, బెల్టు షాపులపై కఠిన చర్యలు తీసుకుంటు న్నామన్నారు. డివిజన్‌లో 220 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. అందులో 60 పోలింగ్ కేంద్రాలు అత్యంత సమస్యాత్మకంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. అలాంటి పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర నిఘా, ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రూ.50వేలకు మించి నగదును తీసుకు వెళ్లరాద న్నారు. ఒక వేళ పట్టుకెళితే సరైన ఆధారాలు చూపించాలని లేకుంటే ఆ నగదును సీజ్ చేస్తామన్నారు. పంచాయతీరాజ్ సిబ్బంది ఆధ్వర్యంలో నిఘా యాప్ ప్రారంభించా మన్నారు. దీని ద్వారా ఎక్కడైనా నగదు, మద్యం ఇచ్చి ప్రలోభాలకు గురి చేస్తే వెంటనే సమా చారం ఇవ్వాలన్నారు. ఎన్నికలు పూర్తయ్యేంత వరకు 30 యాక్టు అమల్లోకి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలు, ప్రదర్శనలకు అను మతి లేదన్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లోకి ఉంటుందన్నారు. ఎన్నికల తర్వాత కూడా ఈ నెల 31 వరకు విజయం సాధించిన అభ్యర్థులు కూడా విజ యోత్సవాలకు ఎటు వంటి అనుమతి లేదని ఏఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నర్సీ పట్నం టౌన్, రూరల్ సిఐలు బిసిహెచ్. స్వామినాయుడు, కె.అప్పల నాయుడు పాల్గొన్నారు.



31వవార్డు టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వానపల్లి రవికుమార్

# పెద్దాపురం పురపాలక సంఘంలో నామినేషన్ల స్వీకరణ

పెద్దాపురం : త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపధ్యంలో రెండవరోజు గురువారం 37 నామినేషన్లు స్వీకరించినట్లు కమిషనర్ శేఖర్ తెలిపారు. బీజేపీ 13వవార్డు ఒకటి, సీపీయం 14,15, 18,21 నాలుగు వార్డులు, టీడీపీ 10 వార్డులలో 3,13,18, 21,23,28., వైయస్ఆర్‌సీపీ 2,4,12,13,15,16, 17,18,21, 23,24. మొత్తం 21వార్డులు, ఇండిపెండెంట్ 19వవార్డు ఒకటి.

మొత్తం 37వార్డులలో వివిధ పార్టీల అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించినట్లు కమిషనర్ శేఖర్ తెలిపారు.

# మూడవవార్డు టీడీపీ అభ్యర్థిని గంటా అప్పలకొండ



భీమునిపట్నం : గ్రేటర్ విశాఖపట్నం భీమిలి జోన్ 3వ విశాఖపట్నం నగరపాలక సంస్థ ఎన్నికల నేపధ్యంలో భీమిలి జోన్ 3వ వార్డు తెలుగు దేశం పార్టీ అభ్యర్థి భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూక రాజు సతీ మణి గంటా అప్పల కొండకు పార్టీ టికెట్ ఖరారు చేశారు. శుక్రవారం నామినేషన్ వేస్తారు.

# దివాస్ లివా మిస్ దివా 2020

హైదరాబాద్ : ఈ సంవత్సరపు ప్రతిష్టాత్మక అందాల పోటీల వర్తా సింగ్, మిస్ దివా యూనివర్స్ 2019 కిరీటం ఎక్స్‌ఎక్స్‌ఎక్సతో లివా మిస్ దివా యూనివర్స్ 2020 విజేతగా నిలిచింది. ఈ ఏడాది చివరలో మిస్ యూనివర్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తోంది. షెపాలి సూద్, మిస్ దివా సుప్రానేషనల్ 2020, కిరిన్డె ఎక్స్ ఎక్స్‌ఎక్స్‌లివా మిస్ దివా సుప్రానేషనల్ 2020, మిస్ సుప్రానేషనల్ 2020లో ఇండియాకు ప్రాతినిద్యం వహిస్తోంది. రోష్ని షియా రన్, మిస్ దివా 2018 - రన్నరప్ కిరీటం (సిటీ), లివా మిస్ దివా 2020 రన్నర్ వైఆర్ ఎప్ వద్ద మెరుస్తున్న వ్యవహారం ముంబయి లోని స్టూడియో .. టైటిల్ కోసం పోటీపడుతున్న పాల్గొనేవారు బాలీవుడ్ నటి, మాజీ మిస్ యూనివర్స్ లారాదత్త మార్గదర్శకత్వం వహంచనున్నారు.

# జోన్-1 లో కోలాహలంగా రెండో రోజు నామినేషన్లు



మధురవాడ : రెండో రోజు జీవీఎంసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. నామినేషన్ల గడువు సాయంత్రం ముగిసేసరికి జోన్ వన్ పరిధిలో ఉన్న ఐదు నుండి 13వ వార్డు లకు సంబంధించి మొత్తం 21 నామినేషన్లు అందాయి. ఇందులో భాగంగా 5, 6, 7 వార్డుకు సంబంధించి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పి మనోజ్ కుమార్ బాధ్యతలు వ్యవహరించారు. ఈ సందర్భంగా 7వ వార్డు నుండి జనసేన అభ్యర్థి నాగోతి అమరావతి రెండు నామినేషన్లు దాఖలు చేశారు. అదే విధంగా 8, 9, 10 వార్డులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పి కోదండరాం బాధ్యతలు వ్యవహరించారు. ఈ సందర్భంగా 8వ వార్డు నుండి గుడ్ల పోలిరెడ్డి వైసిపి పార్టీ నుండి నామినేషన్ వేశారు. అలాగే తొమ్మిదో వార్డు నుండి సియాద్రి అఖిల టిడిపి అభ్యర్థిగా రెండు నామినేషన్ లు వేశారు. అలాగే బాయిన సరస్వతి వైసిపి అభ్యర్థిగా తొమ్మిదో వార్డు నుండి నామినేషన్ వేశారు. నాగు పిల్లి పద్మావతి తొమ్మిదో వార్డ్ నుండి వైసీపీ పార్టీ తరపున నామినేషన్ వేశారు. అలాగే అదపాక శారద తొమ్మిదో వార్డు బి ఎస్ పి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. బుడుమూరి దేవి టిడిపి అభ్యర్థిగా 9 నుండి నామినేషన్ వేశారు. ఉమ్మిడి సుజాత బిజెపి పార్టీ అభ్యర్థిగా 9వ వార్డు నుండి నామినేషన్ వేశారు. అదేవిధంగా 10వ వార్డు నుండి కంతి వినుత మహంతి కుమారి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. బోండా మాధవి వైసిపి అభ్యర్థిగా పదో వార్డు నుండి నామినేషన్ వేశారు. అలాగే 11, 12 , 13 వార్డుకు సంబంధించి పి. విద్యాసాగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా బాధ్యతలు నిర్వహించారు. ఇందులో భాగంగా 11వ వార్డు నుండి గొల్ల గాని హరి వెంకట కుమారి వైసిపి పార్టీ అభ్యర్థిగా నాలుగు నామినేషన్లు దాఖలు చేశారు.12వ వార్డు నుండి ఓమ్మి నిర్మల కుమారి టిడిపి అభ్యర్థిగా నామినేషన్ వేశారు.13వ వార్డు నుండి బాడీత బోయిన అరుణ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. 13వ వార్డు నుండి యు. ఫార్వీన్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కొవ గాపు సుశీల 13వ వార్డు నుండి వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. నీలి వెంకట నాగ భాను 13వ వార్డు నుండి జనసేన అభ్యర్థిగా నామినేషన్ వేశారు. వైసిపి నుండి 9, టిడిపి నుండి 4, జనసేన నుండి 3, బి ఎస్ పి 1, బిజెపి 1, కాంగ్రెస్ 1, స్వతంత్ర అభ్యర్థులు రెండు మొత్తం 21 నామినేషన్లు అందాయి.

## తొలగించిన మిడ్డేమీల్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న మిడ్డేమిల్ కార్మికులు

గొలుగొండ : కేడిపేట జెడ్‌పిహెచ్ స్కూల్‌లో అక్రమంగా తొలగించిన మిడ్డేమిల్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మిడ్డేమిల్ జిల్లా అధ్యక్షురాలు కె.ప్రసన్న ఆధ్వర్యంలో గురువారం ఎంపిడిఒ డేవిడ్‌రాజుకు మిడ్డేమిల్ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లాడుతూ కేడిపేట జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్‌లో 12 సంవత్సరాలుగా పని చేస్తున్న మిడ్డేమిల్ కార్మికులను చైర్మన్ ఉద్దేశ్య పూర్వకంగా ఆరోపణలు చేసి ఫిబ్రవరి 3న తొలగించారన్నారు. 12 ఏళ్లుగా లక్షల రూపాయలు అప్పులు చేసి రూ.1.50లక్షలతో వంట షెడ్, 2018-2019లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మిడ్డేమిల్ బకాయలు రూ.3లక్షలు, 2017 ఆగస్టు, సెప్టెంబర్‌లో గుడ్ల బిల్లు బకాయిలు రూ.75వేలు నేటికి చెల్లించలేదన్నారు. 12 ఏళ్లుగా అష్టకష్టాలతో పథకాన్ని నిర్వహిస్తే నేడు కార్మికులను చైర్మన్ తొలగించడం అన్యాయమన్నారు. కావున తొలగించిన మిడ్డేమిల్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పి.జ్యోతి, ఎం.రఘూన్సీ, ఎస్‌కె.జోగులమ్మ, ఎ.చింతల్లి, ఎస్.రమణమ్మ, సిహెచ్.సత్యవతి, బి.వరలక్ష్మీ, వి.కన్నయ్యమ్మ, ఎస్.లక్ష్మీ, ఎ.సీతయ్యమ్మ, ఎ.అమ్మాజి, ఎస్.వరహాలమ్మ, కె.రమణమ్మ, కె.మంగ, జి.లక్ష్మీ, ఈశ్వరమ్మ, కె.చింతల్లి, సత్యవతి, ఆర్.వాణి, ఎస్.సత్యవతి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ నూకాలమ్మ వారి చాటింపు



భీమునిపట్నం : శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ మహోత్సవాలు సందర్భంగా బుధవారం అర్ధ రాత్రి అమ్మవారి ప్రతి రూపంను తంగేడు పూలతో అలంకరించిన గర గను చిడ తలు, గరడీలు, మేళ తాళాలతో బీమిలి పుర వీదులలో ఊరేగించి తెల్లవారి ఉదయం నాలుగు గంటలకు పాత బస్టాండ్ వద్ద ఉన్న అమ్మవారి చదును పట్టు వద్ద తీసుకుని వచ్చారు. ఇక్కడ గరగను పన్నెండు రోజులు ఉంచుతారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కీర్తి శ్రీనివాసరావు, పూజారులు చౌదరి సత్యరాజు, నూకా వెంకటేష్, మారుతి ఉత్సవకమిటీ అధ్యక్షుడు వాసుపల్లి ఎల్లాజీ (రంగ), ప్రధాన కార్యదర్శి అప్పికొండ. అప్పలనాయుడు, కోశాధికారి ఎచ్చెర్ల హరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, కాసరపు చిన ఎల్లాజీ, కోఆర్డి నేటర్ కోండ్రు రామ.సూరప్పడు, ఆలయ నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి గంటా నూకరాజు, మైలపల్లి లక్ష్మణ రావు,కె. రమణ బాబు, వి. కొండబాబు, ఎ.నరసింగరావు, కె. ముత్యాల రావు అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన టీడీపీ నాయకులు



అప్పలనాయుడును పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : నాతవరం మండలం వెదురుపల్లి వైసిపి నాయకులు కాళ్ల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు సమక్షంలో...

టీడీపీ నుంచి మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు వైసిపిలో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అప్పలనాయుడుకు ఎమ్మెల్యే గణేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఈ ఏడాది ప్రపంచ కిడ్నీ దినోత్సవ నినాదం...

# ప్రతిచోట ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన కిడ్నీ




విశాఖపట్నం : ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా చేపట్టిన అంశం గుర్తించుటకు ముందస్తు చర్యలు మరియు సంరక్షణకు సమర్థవంతమైన విధానం ద్వారా ప్రతి చోట ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన కిడ్నీని ప్రసాదించటం. పది మంది పెద్దలలో ఒకరు దీర్ఘకాలిక మూత్ర పిండాల వ్యాధి కలిగి వున్నారు. ఈ దీర్ఘకాలిక మూత్ర పిండాల వ్యాధి పెరుగుదల ప్రపంచానికి భారం అవుతున్నది. ఇది మరణాలకు అయిదవ అత్యంత సాధారణ కారణమవుతున్నది. కీలకమైన కిడ్నీ వ్యాధిని నివారించవచ్చును. తగిన సమర్థ వంతమైన ప్రాథమిక రోగ నిర్ధారణ మరియు త్వరితమైన చికిత్సను అందించుటతో చివరి దశ కిడ్నీ వ్యాధికి పురోగతి సాధించవచ్చును. ప్రపంచ వ్యాప్తంగా కిడ్నీ వ్యాధుల పెరుగుతున్న భారంపైన అవగాహన పెంపొందించుటకు ఈ ఏడాది, ప్రపంచ కిడ్నీ దినోత్సవం జరుపుతున్నారు. ముందస్తు నివారణ జోక్యాలు ద్వారా కిడ్నీ వ్యాధి నివారణ మరియు పురోగతి అనే అంశాల ప్రాముఖ్యతను ప్రత్యేకంగా 2020 లో ప్రచారం చేయటం ద్వారా ప్రతి చోట ప్రతి ఒక్కరికి కిడ్నీ ఆరోగ్యానికి సేవలు అందిస్తారు. క్లినికల్ ముందస్తు నివారణ జోక్యాలు లో ముందస్తు పరీక్షలు, రక్త పోటు మరియు గ్లైసెమిక్ నియంత్రణ అదేవిధంగా సహఅనారోగ్య పరిస్థితి నిర్వహణ చేరి ఉంటాయి. కిడ్నీ వ్యాధుల ప్రాథమిక నివారణకు మార్చుకోవలసిన ప్రమాద కారకలలో మధుమేహం, అధిక రక్త పోటు, అనారోగ్యకర ఆహారం, కిడ్నీ/మూత్ర నాళం (మార్గం) అసాధారణ నిర్మాణం మరియు మాదక ద్రవ్యాల కారణంగా నెఫ్రోటాక్సిటి చేరి ఉంటాయి. ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలి అంటే ఉప్పు తక్కువగా వాడటం మరియు పోషక ఆహారం తీసుకోవటం మరియు శారీరక వ్యాయామం చేయటం, అత్యధిక దీర్ఘకాలిక మూత్ర పిండాల వ్యాధి కలిగి ఉన్న రోగులు మూత్ర మరియు రక్త పరీక్షలు చేయించాలి. స్థానికంగా ద్వారకానగర్, డైమండ్ పార్కు దరి వద్ద నున్న ఆసియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ యురాలాజీ (AINU) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కిడ్నీ సమగ్ర సంరక్షణకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు మొట్టమొదటిది. నెఫ్రో యురాలజీ వ్యాధుల నివారణ, రోగనిర్ధారణ మరియు చికిత్సలకు సంబంధించిన పరిశోధన మరియు శిక్షణ కొరకు ప్రోత్సాహం మరియు మద్దతు అందించుటకు ఇది స్థాపించటమైనది. అంతేకాక, మేము (AINU) సమాజంలోని కిడ్నీ ఆరోగ్యం మరియు యురాలజికల్ సమస్యలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు ఈ అవకాశాన్ని చేపట్టామని, ఈ చొరవలో భాగంగానే గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవ సందర్భంగా అవగాహన నడకను నిర్వహించామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.జి.రవీంద్ర వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులు ద్రోణంరాజు శ్రీనివాస్, ప్రి.కోటేశ్వరరావు, కె.కె.రాజులకు తమ కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డా.రామదాసు ప్రొఫెసర్ డా.జి.రవీంద్రవర్మ, మేనెజింగ్ డైరెక్టర్ డా.అమిత సాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.జై శేఖర్, యురాలజిస్ట్ డా.వి.శ్రీనివాస్ నెఫ్రాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## 80 వార్డులో

## ఎన్నికల ప్రచారం మొదలు పెట్టిన వరలక్ష్మి



అనకాపల్లి : 80 వార్డు నుండి తెలుగుదేశం పార్టీ కార్పొరేట్ అభ్యర్థిగా బరిలోకి నిలిచిన బొడ్డేడ వరలక్ష్మి ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఐదువార్డులలో అభ్యర్దులలో మొట్ట మొదటిసారిగా నామినేషన్ దాఖలు చేయడమే కాకుండా ఎన్నికల ప్రచారాన్ని కూడా బుధవారం నుండి ప్రారంభించారు. ప్రతీ ఒక్కరిని వ్యక్తిగతంగా కలిసే ప్రయత్నాలలో పడ్డారు. గతంలో కౌన్సిలర్‌గా పోటీ చేసిన అనుభవంతో పాటు 26 వార్డు అభివృద్ధికి చేసిన కృషి ఆమెకు కలిసి వస్తుంది. ఇప్పటికే 26 వార్డు మొత్తం చుట్టుముట్టారు. మిగిలిన ప్రాంతాలను కూడా రెండు మూడు రోజుల్లో తిరిగి ప్రచారం మొదటి విడత పూర్తిచేసేందుకు సిద్ధమవు తున్నారు. మరో ప్రక్క ఆమె భర్త తెలుగుదేశం పార్టీ నాయకులు బిఎస్ఎంకే జోగినాయుడ అనుచరులతో అందరినీ కలిసి మద్దతు అభ్యర్థిస్తున్నారు.

ఏది ఏమైనా ఎన్నికల ప్రచార జోరును అందరికన్నా ముందుగా ఆమె ప్రారంభించి, అందరినీ ఆకట్టుకుంటున్నారు. ఈ ప్రచారంలో పీలా శ్యామ్, కొణతాల కృష్ణ, ఎల్లపు గోవింద్, చదరం ప్రభ, ఆదిలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చు రెండు లక్షల రూపాయలకు మించరాదు



పెద్దాపురం : మండలంలో ఎంపిటిసి స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చు రెండు లక్షల రూపాయలకు మించరాదని రిటర్నింగ్ అధికారి0 ఆర్.వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్లు వేసిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారి ఆర్. వెంకటేశ్వరరావు మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రమణారెడ్డి అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోటీలో ఉన్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చు 2 లక్షలకు మించి ఉండరాదని తెలిపారు. ఈ రోజు నుండి ఈ నెల 14 వ తేదీ 3 గంటల లోపు నామినేషన్ ఉపసంహారణకు అవకాశం ఉందని తెలిపారు.14 వ తేదీ 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ అవుతుందని తెలిపారు.ఎన్నికల పోలింగ్ ఈ నెల 21 వ తేదీన నిర్వహణ జరుగుతుందని, ఓట్ల లెక్కింపు 24 వ తేదీన ఉదయం 8 గంటల నుంచి వుంటుందని తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు,బోర్డులు ఉండ కూడదని తెలిపారు. అభ్యర్థులు మైకు ప్రచారానికి ముందస్తు పోలీసు అనుమతి తీసుకోవాలని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం,డబ్బుతో ఓటర్లను మభ్యపెట్టకూడదని,అట్టివారిపై ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం చర్యలు తప్పవని తెలిపారు. ప్రచార సమావేశాల్లో వ్యక్తిగత విమర్శలు చేయరాదని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి అందరూ సహకరించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.శ్రీదేవి, ఈవోపీఆర్డి హిమ మహేశ్వరి, వ్యయ పరిశీలకులు పి.వీర భద్రరావు,పోటీలో ఉన్న అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి పండగ అనుపు మహోత్సవం

ముత్యాలమ్మ అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అదీప్ రాజు, శిరీష దంపతులు









సబ్బవరం : ఉత్తరాంధ్ర జిల్లాలో ప్రసిద్ధి గాంచన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సబ్బవరం మండలంలోని అంతకాపల్లి పంచాయతీలోని రావులమ్మపాలెం ,అంతకాపల్లి ,ఒమ్మివాని పాలెం గ్రామాల ప్రజలు ఆరాధ్యదైవమైన శ్రీ ముత్యాలమ్మ తల్లి పండగ జాతర మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో అంగ రంగ వైభవంగా జరిగింది. బుధవారం రాత్రి 9 గంటలుకు తొలివేల్పు మహోత్సవం పూల రథం, గుర్రాలతో అమ్మవారి ఘటాలతో , గరగల తో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు గా ఘనంగా జరిగింది అనంతరం 101 కాగడాలతో, కొమ్ములు, చిచ్చుబుడ్లు భారీ మందుగుండు సామగ్రి కాల్చారు, రాత్రి 12 గంటలకు పౌరాణిక డ్రామా గయోపాఖ్యానం లోని యుద్ధ సన్నివేశం కార్యక్రమం జరిగింది, గురువారం ఉదయం 5 గంటల నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు గుడిని బంతి పూల దండలతో అలంకరించారు గుడి నుంచి ఒక కిలోమీటరు వరకు మిరుమిట్లుగొలిపే విద్యుత్ దీపాలంకరణ చేశారు ,అమ్మవారి దర్శనం కోసం అత్యధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి పసుపు , కుంకుమ , చీరలు తమ తమ మొక్కులను చెల్లించడానికి బారులు తీశారు పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు సతీమణి శిరీష దంపతులు కుటుంబ సమేతంగా ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ ఈ అమ్మవారు ఆదిపరాశక్తి, స్వరూపిణి, కోరికలు తీర్చే కల్పవల్లిని అన్నారు అంతగా పల్లి పంచాయతీ నుండి వైయస్సార్ సిపి పార్టీ నుండి ఎంపీటీసీ గా పోటీ చేస్తున్న చొక్కాకుల గోవింద్ కు బిఫామ్ ఫారం ను అందజేశారు . గుడి వద్ద భక్తులు ఆర్థిక సహాయంతో పులహరు ,మజ్జగ పేకట్లు,ప్రసాదాల ఉచతంగా వితరణ చేశారు.

చొక్కాకుల వెంకట్రావు, లక్ష్మి దంపతులు , మాజీ ఆర్ ఈ సి ఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణమూర్తి, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు, మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవిందా ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ప్రసాదాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్నసమారాధన నిర్వహించారు సాయంత్రం 4 గంటల నుండి పూల రథం , ఏలిఏనుగు , గుర్రాలు , ఘటాలు ఉత్సవాలును జిల్లా విఆర్వో సంఘ అధ్యక్షుడు సబ్బవరపు త్రినాధ రామదాసు శ్రీ లక్ష్మి ఎంటర్ప్రైజెస్ కంపెనీ అధినేత చొక్కాకుల వెంకట్రావు, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయడు, మాజీ ఆర్ ఈ సి ఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణ మూర్తి ,చొక్కాకుల గోవిందా ముఖ్య అతిథులుగా పాల్గొని అనుపు ఉత్సవాలను ప్రారంభించారు.

గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా అంగరంగ వైభవంగా అనుపు మహోత్సవం జరిగింది . ఈ పండగ సందర్భంగా రావలమ్మపాలెం గ్రామంలో అంతకాపల్లి పంచాయతీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు గెలుపొందిన విజేతలకు ప్రధమ బహుమతి 10 వేలు ద్వితీయ బహుమతి 8 వేలు రూపాయలు నగదు బహుమతి విజేతలకు ముఖ్య అతిథులు చేతుల మీదగా అందజేశారు . రాత్రి 7 గంటల నుండి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అమ్మవారు బ్రాహ్మణ స్త్రీ కావడం వలన అంతకాపల్లి పంచాయతీ ప్రజలు ఈ పండుగ చాటిన దగ్గర నుండి మారువారం వరకు మాంసాహారాన్ని ముట్టరు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సబ్బవరపు దేముడుబాబు ,మిడతాడ మహాలక్ష్మి నాయుడు, రోంగలి దేముడుబాబు గొర్లి అప్పారావు సబ్బవరపు శ్రీనివాసరావు, గొంప రమణ ,గొర్లి ఎర్రినాయుడు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికలను పరిశీలించిన
## ఎన్నికల వ్యయ పరిశీలకులు సి.సెల్వం



కాకినాడ: తూర్పు గోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల వ్యయ పరిశీలకులు సి.సెల్వం గురువారం కలెక్టరేట్ లోని మీడియా సెంటర్, ఎన్నికల సమాచార కేంద్రాన్ని సందర్శించారు. ఆయన ఎన్నికల సమాచార కేంద్రం లో వున్న ఆడిటర్లను ఎన్నికలకు సంభంధించి వ్యయ వివరాలను అడిగి తెల్సుకున్నారు. అదేవిధంగా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ వివరాలను కూడా సంభందిత అధికారులకు అడిగి తెల్సుకున్నారు. ఎన్నికల సమాచార కేంద్రంలో బి.సి.కార్పొరేషన్ ఈ.డి. మరియు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ నోడల్ అధికారిని ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, లోకల్ ఫండ్ ఆడిటర్లు యం.డి. రహమతుల్లా, ఏ.ఏ.ఓ., విజయ్ కుమార్, సీనియర్ ఆడిటర్, మరియు జడ్.పి.యం.సి.సి. ఇంచార్జీ టి.యస్.యస్.ఆర్.మూర్తి పరిశీలకులకు వివరించారు. ఆయన వెంట డి.ఆర్.ఓ. సి.హెచ్.సత్తిబాబు వున్నారు.

## వేధింపుల పరిష్కారానికే దిశ: ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణ



కాకినాడ: నేడు మహిళలపై , ఆడపిల్లలపై జరుగుతున్న అకృత్యాలు, వేధింపుల సత్వర పరిష్కారానికి దిశ చట్టం రూపొందించడం జరిగిందని కాకినాడ ట్రాఫిక్ డిఎస్పీ బి. రామకృష్ణ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ రామకృష్ణ సేవా సమితి నడుపుతున్న శ్రీరామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు దిశ చట్టంపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే సత్వర న్యాయం జరిగేలా రూపొందించబడిన చట్టం దిశా చట్టం అని ఈరోజుల్లో మహిళలపై ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలకు వేధింపులకు పరిష్కారానికి దిశా చట్టం రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దిశా యాప్‌ను రూపొందించారనీ ఈయాప్‌ను అమ్మాయిలు సులభంగా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. అనంతరం దిశ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సుప్రియ...విద్యార్థిని విద్యార్థులు కౌమార దశలో వచ్చే సమస్యలు,ప్రేమ తదితర విషయాలపై దృష్టిపెట్టి తమ విలువైన జీవితాల్ని కోల్పోతున్నారని,ఆడపిల్లలు సమాజంలో, పాఠశాలలోనూ, రహదారులలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, మంచి చెడు స్పర్శలను ఏ విధంగా తెలుసుకోవాలన్న విషయాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణ,ఎస్సైలు మూర్తి,ఫణిలు పోలీస్ వ్యవస్థ, వారి పని తీరు,ట్రాఫిక్ వ్యవస్థపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కెఎస్ వేణునాదం,సమితి కార్యదర్శి వివెల్.గాంధీ, ప్రధానోపాధ్యాయులు కె.అప్పారావు, షీ టీమ్ ఎస్సై మూర్తి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాహనాల బహిరంగ వేలం



కాకినాడ: కాకినాడ ఉపరవాణా కార్యాలయం,ఏపీఎస్ ఆర్టీసీ ప్రాగణంలో ఈ నెల 13న వాహనాలు వేలం వేయడం జరుగుతుందని ఉప రవాణా కమీషనర్ సిహెచ్.ప్రతాప్ తెలిపారు. రవాణా శాఖ జప్తు చేసిన ఈ వాహనాలను శుక్రవారం ఉదయం 11 గంటలకు డీటీసీ కార్యాలయం నందు, మధ్యాహ్నం 2 గంటలకు ఏపీఎస్ ఆర్టీసీ ప్రాంగణంలో వేలం వేయడం జరుగుతుందని అన్నారు. కార్యాలయ నిబంధనల ప్రకారం వేలములో పాల్గొనదలచిన వారు ముందుగా వాహనములను చూసుకొని వేలము జరుగు తేదీన ముందుగా ధరావత్తు నిమిత్తము రూ.2,200లు చెల్లించాలన్నారు. వేలము పాటలో వాహనము పొందినవారు సంబంధిత జీఎస్టి టాక్స్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ వాహనములు రద్దుగా మాత్రమేనని వీటికి ఏవిధమైన రికార్డ్ ఇవ్వడం జరగదని డీటీసీ తెలిపారు.

### అమృత ఎమర్జెన్సీ ఆసుపత్రిలో
## ప్రపంచ కిడ్నీ దినోత్సవ వేడుకలు



కాకినాడ: భానుగుడిలోని అమృత ఎమర్జెన్సీ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్ సభ్యులచే ఘనంగా ప్రపంచ కిడ్నీ దినోత్సవం వేడుకలు నిర్వహించారు.క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మకాయల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రముఖ యురాలజిష్ట్ డా.పుల్లా ప్రసాద్‌ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా.ప్రసాద్ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ రోజుకు రెండు నుంచి మూడు లీటర్ల నీరు తాగాలి అని అన్నారు.బి.పి,షుగర్ ఉన్న వారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి అని అన్నారు. ప్రతి రోజూ ఉదయం సాయంత్రం వేళల్లో వ్యాయామం చేయాన్నారు. మద్యం, ధూమపానం,మాంసాహారం వల్ల కూడా మూత్ర పిండాలు దెబ్బ తినే ప్రమాదం ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డా.అడ్డాలసత్య నారాయణ,డా.మూర్తి, డా.శ్రీమన్నారయణ, డా.సంతోష్,లయన్ రవికుమార్ లయన్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# కరోనా వైరెస్ సర్వేపై శిక్షణ



కాకినాడ: కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని వైద్యాధికారులు, ఏఎన్ఎంలు,ఆశలకు కరోనా వైరస్ సర్వేపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.బి.సత్య సుశీల శిక్షణ నిచ్చారు.ఈ శిక్షణా కార్యక్రమముపై డా.బి.సత్య సుశీల మాట్లాడుతూ ఆశలు, ఏఎన్ఎంలు ఆయా వార్డు పరిధిలో ఉన్న వార్డు వాలంటీర్ల సహకారంతో వారిపరిధిలోని కుటుంబాలన్నింటినీ సర్వే నిర్వహిస్తారన్నారు. కరోనా వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలు,ఇంటింటా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమానిత కేసులపట్ల,విదేశాలనుండి వచ్చిన వ్యక్తులను ఏవిధంగా నమోదు చేసుకోవాలి, తీసుకోవలసిన చర్యలు, ప్రజలందరికీ ఏవిధంగా అవగాహన కల్పించాలి అనే విషయాలపై శిక్షణ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో డిఐఓ,జిల్లా సర్వేలెన్స్ అధికారి డా.మల్లిక్, జిల్లా ఏపీడిమియాలజిస్ట్ డా.రవి కుమార్,నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డా.ప్రశాంత్, తూరంగి వైద్యాధికారి డా.జిలానీ పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీలోకి ముమ్మిడి రాజబాబు



కాకినాడ: కాకినాడ రూరల్ మండలమాజీ ఉపాధ్యక్షుడు గంగనాపల్లి గ్రామానికి చెందిన ముమ్మిడి రాజబాబు రాష్ట్ర మంత్రి కురసాల కన్నబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. గురువారం బారీఎత్తున తన అనుచరులతో మంత్రి అతిథి గృహానికి చేరుకున్న రాజబాబుకు మంత్రి కన్నబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కురసాల సత్యనారాయణ, గీసాల శ్రీనివాస్, కర్నాసుల సీతారామంజనేయులు,నులుకుర్తి రామకృష్ణ,పుల్ల కోటేశ్వరరావు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్లకోమా వారోత్సవాల ర్యాలీ ప్రారంభించిన ఎస్పీ నయీం అస్మి



కాకినాడ రూరల్ : శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి ప్రాంగణంలో నీటికాసులు (గ్లకోమా) వారోత్సవాల ర్యాలీని జిల్లా ఎస్పీ నయీం అస్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.సంకురాత్రి చంద్రశేఖర్, మెడికల్ డైరెక్టర్ డా.మధు ఉద్దరాజు, శ్రీ కిరణ్ సిబ్బంది ఈమారథాన్లో పాల్గొన్నరు ఈ సందర్భంగా ఎస్పీ నయీం అస్మి మాట్లాడుతూ శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి ఒక మంచి పనికి అంకురార్పణజరిపి ప్రజలలో నీటికాసుల వ్యాధి గురించి మంచి అవగాహన కలిగించి వైద్య రంగంలో జరిగే అభివృద్ధి గురించి ప్రజలకు తెలియని విషయాలు తెలియజేయుట ఒక గొప్ప విషయమని కొనియాడారు. డా.హిమబిందు గ్లకోమాకన్సల్టెంట్ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి, గ్లకోమా (నీటికాసులు వ్యాధి) గురించి తెలియజేస్తూ ఈ వ్యాధి చాపక్రింద నీరువలే వ్యాధిగ్రస్తులకు తెలియకుండా వ్యాపించి కంటి చూపు పోయేటట్లు చేస్తుందని,సరియైన సమయంలో నేత్ర పరీక్షలునిర్వహించుకొని తగిన సమయంలో వ్యాధిని గుర్తించి ప్రాధమిక దశలోనే చికిత్స అందించినట్లయితే చాలా వరకుచూపును కాపాడవచ్చు.40సంఎలు వయసు పైబడిన వారు, హ్రస్వదృష్టి కలవారు (మయోపియ) మరియు కంటికిదెబ్బలు తగిలిన వారికి ఈ వ్యాధి రావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నవి. గ్లకోమా వ్యాధి వంశపారంపర్యంగా రావడానికి అవకాశం ఉంది కాబట్టి కుటుంభ సభ్యులందరూ తప్పనిసరిగా ఎప్పటికప్పుడు నేత్రపరీక్షలు చేయించుకోవాలన్నారు.శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి మేనేజింగ్‌డైరెక్టర్ డా.సంకురాత్రి చంద్రశేఖర్, మెడికల్ డైరెక్టర్ డా.మధు ఉద్దరాజు,శ్రీ కిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్స్‌లో ప్రతిభ సాధించిన ఆదిత్య గొల్లగూడెం విద్యార్థులు



అమలాపురం: సిల్వర్ జోన్ ఇంటర్నేషనల్ మేథ్స్ ఒలింపియాడ్‌లో 8 స్వర్ణ, 3 వెండి, 3 కాంస్య పతకాలు సాధించారని ఆదిత్య పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి తెలిపారు. ఎస్ఓఎఫ్ ఒలింపియాడ్‌లో 9 స్వర్ణం, రెండు వెండి మెడల్స్ ఆఫ్ డిస్టెంక్షన్ -1 సాధించారన్నారు. ఇండియన్ టాలెంట్ ఎన్ఎస్ఐటి పరీక్షలో క్లాస్ టాపర్స్‌గా కర్మిషా 2, జయషన్వి 3, త్రిజల్ గెలుపొందగా, సెకండ్ లెవల్‌కి 22 మంది క్వాలిఫై అయ్యారని, త్రిజల్ స్టేట్ టాపర్‌గా 500 రుసుము గెలుపొందాడన్నారు. అలాగే వైష్ణవి కార్తీక్ ఎక్సలెన్స్ మెడల్ సాధించారన్నారు. విద్యార్థులకు తర్పీదు ఇచ్చిన ఉపాధ్యాయులను ఆమె అభినందనలు తెలియజేశారు.

## హోమియో ఫిజియోధెరఫీ సేవల రోగులకు ఉపశమనం
### ఫిజియో ధెరఫీ ప్రారంభించిన డా.ఉమర్ ఆలీషా



పిఠాపురం: హోమియో ఫిజియోథెరఫీ ద్వారా రోగులకు త్వరిత గతిన ఉపసమనం కలిగించ వచ్చునని పిఠాపురం నవమ పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా తెలిపారు.పిఠాపురంలో గత 29 సంIIలుగా హోమియో వైద్య సేవలు అందించుచున్న మొహిద్దీన్ బాదుషా మెమోరియల్ మల్టీ స్పెషాలిటి హోమియో క్లినిక్ హోమియో ఫిజియో థెరఫీవిభాగమును, క్లినిక్ వ్యవస్థాపకులు శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ " హోమియో వైద్య విధానములో కీళ్లు, నరములు,కండరముల సంబంధిత వ్యాధులకు,పక్షవాతము,ఆటలవలన సంభవించు దెబ్బలకు చక్కని వైద్యము కలదని దానితో పాటుగా ఫిజియోథెరపీ జోడించి వినియోగించుకుంటే రోగులకు మరింత త్వరితగతిని ఉపశమనము కలిగించవచ్చునని అన్నారు.హోమియో ఫిజియో థెరఫీ ద్వారా ఒక రోగి వచ్చినప్పుడు హోమియో వైద్యులు మరియు ఫిజియోథెరపీ వైద్యులు కలిసి ఆలోచించి అనంతరము వారి సమిష్టి కృషి పై వైద్యముచేయుట వలన రోగకి మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. హోమియో ఫిజియోథెరపీ అనే వినూత్న విధానం ప్రప్రథమముగా తమ క్లినిక్ నందు నెలకొల్పడము జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హెూమియోవైద్య నిపుణులు డా.ఆనంద కుమార్ పింగళి, ఫిజియోథెరపీ నిపుణులు డా.వెంకట ఫణింద్ర కృష్ణ,డా.అమ్మాజీ పాల్గొన్నారు.

## కనీస గౌరవ వేతనం ఇప్పించండి
## ఎమ్మెల్యేని కలిసిన కేజీబీవీ కళాశాల అధ్యాపకులు

శంఖవరం: గత రెండు సంవత్సరాల నుంచి కస్తూర్బా బాలికల విద్యాలయం జూనియర్ కళాశాలలో పార్ట్ టైం అధ్యాపకులుగా పనిచేస్తున్నామని,కనీస గౌరవం ఇప్పించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు.శంఖవరం ఎమ్మెల్యే స్వగృహంలోఎమ్మెల్యేలు కలిసి వారిసమస్యలను విన్నవించుకున్నారు.2018 జులై 5న పార్ట్ టైం లెక్చరర్లుగా విధుల్లోకి చేయడం జరిగిందని,నెలకు రూ.12 వేలుమాత్రమే గౌరవ వేతనం ఇస్తున్నా రని,తరగతులు పెరిగితే జీతం రెట్టింపు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కేజీబీవీలో పనిచేస్తున్న స్కూల్ టీచర్స్ (సిఆర్‌టి)లకు మినిమమ్ టైమ్ స్కేల్ ప్రకారం రూ.28 వేల గౌరవం ఇప్పించాలని ఎమ్మెల్యేలను కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల, కాంటాక్ట్,అవుట్ సోర్సింగ్ పని చేస్తున్న మహిళలకు మెటర్నిటీ లీవ్ 180 రోజులు జీతంతో మంజూరు చేస్తున్నారని,అలాగే కేజీబీవీల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు జీతంతో కూడిన 180 రోజులు మెటర్నిటీ లీవ్ ఇప్పించాలని కోరారు.దీనిపై ఎమ్మెల్యేలు స్పందించి గౌరవ వేతనం పెంపుదలకు ఈ విషయంపై సంబంధిత మంత్రివర్యులుతో మాట్లాడుతానని ,అవసరమైతే ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు.

## ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వర్తించాలి-జిల్లా కలెక్టర్



అమలాపురం: ఈ నెల 21వ తేదీన జరగబోయే అన్ని మండలాల ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిల ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంటు ప్రిసైడింగ్ అధికారులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ డి మురళీధర్ రెడ్డి తెలిపారు. అమలాపురం మండలానికి సంబంధించిన ఎంపిటిసి, జెడ్‌పిటిసిల ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే 198 ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైండింగ్ అధికారులకు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూర్తి పారదర్శకతతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని, పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఎన్నికల సామాగ్రి తీసుకున్నది మొదలు పోలింగ్ కేంద్రానికి చేరుకుని పోలింగ్ ప్రక్రియ ముగిసేవరకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైండింగ్ అధికారులు బాధ్యతా యుతంగా విదులు నిర్వర్తించాలని ఆయన ఆదేశించారు. అనంతరం కలెక్టర్ అమలాపురం ఎస్‌కెబిఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించారు. అమలాపురం డివిజన్‌లోని 16 మండలాల్లోనూ ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులును ఎఎస్‌కెబిఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరుస్తారన్నారు. మండలంలో మొత్తం 62262 మంది ఓటర్లు ఉన్నారని, 88 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశామని, 25 ఎంపిటిసిలు, 12 జెడ్‌పిటిసి స్థానాలకు పోలింగ్ జరుగుతుందని మొత్తం 198 ప్రిసైడింగ్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులతో పాటు 300లకు పైగా ఒపిఓలు విధులు నిర్వర్తిస్తారన్నారు. ఈ కర్యాక్రమంలో ఎంపిడిఓ ప్రభాకరరావు, ఎంఇఓ డి విమలాకుమారి, ఇఓపిఆర్‌డి మల్లికార్జునరావు, కార్యదర్శి ఆర్ఎస్ సూరపరాజు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు సహాయం అందజేసిన రుద్రరాజు



అమలాపురం: అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కల్పోయిన నాలుగు కుటుంబాల వారికి కిరణా సామాగ్రిని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి గిడుగు రుద్రరాజు, కాంగ్రెస్ పార్టీ అమలాపురం పార్లమెంటు జిల్లా అధ్యక్షులు కొత్తూరి శ్రీనులు గురువారం అందజేశారు. దంగేటివారిపాలెం ఎంపిపి పాఠశాలకు చెందిన విద్యార్థులు బాధితులకు వంట సాగ్రిని ప్రధానోపాధ్యా యురాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుపూడి శ్రీనివాసరావు, పఠాన్ ఇబ్రహీం ఖాన్, ఈతకోట సోమరాజు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకున్న నామినేషన్ల ప్రక్రియ

అమలాపురం: పట్టణ మున్సిపాలిటీ నామినేషన్ల ప్రక్రియ రెండవ రోజు జోరందుకున్నాయి. రెండవ రోజు 8వ వార్డు నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తిక్కిరెడ్డి వెంకటేష్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి డిఇ అప్పలరాజుకు అందజేశారు. అలాగే 11వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం సతీమణి కృష్ణకుమారి నామినేషన్ వేశారు. 13వ వార్డుకు నుండి వైసిపి అభ్యర్థిగా సంసాని వెంకటచంద్రశేఖర్(నాని) నామినేషన్ వేశారు. 18వ వార్డునుండి జనసేన పార్టీకి తరపున చిక్కాల సతీష్ నామినేషన్ దాఖలుచేశారు. మొత్తం 73 నామినేషన్‌లు దాఖలు కాగా వైసిపి 46, టిడిపి 11, జెనసేన 6, బిజెపి 4, ఇండిపెండెంట్ 6 ఎన్నికల రిటర్నింగ్ అధికారి అప్పలరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్, షేక్ అబ్దుల్ ఖాదర్, సంసాని శ్యామలాదేవి, మాచిరాజు రవి తదితరులు పాల్గొన్నారు.




# హిందూ ధర్మం విశ్వవ్యాప్తం కావాలి



- మండపాకలో హిందూ ధర్మ ప్రచార యాత్ర
- విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి
- విజయవంతంగా కొనసాగుతున్న ప్రచార యాత్ర
- స్వామీజీ చిత్రపటానికి పాలాభిషేకం

తణుకు: హిందూ ధర్మ ప్రచార యాత్రను విజయవంతంగా కొనసాగిస్తున్న విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి చిత్రపటానికి తణుకులో పాలాభిషేకం నిర్వహించారు. తణుకు శివారు మండపాకలో గురువారం ఉదయం ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పుష్పాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. విశాఖ శారదాపీఠం తరపున స్వామి వారి దర్శనం గావించుకున్నారు. దేవస్థానం అధికారులు స్వామీజీకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనుగ్రహ భాషణం చేస్తూ ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టినట్టు తెలియజేశారు. విశాఖ శారదాపీఠం భక్తులు బోడపాటి వీర్రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. స్వామీజీ యాత్రతో హిందూ ధర్మం విశ్వవ్యాప్తం కావాలని విశాఖ శారదాపీఠం భక్తులు ఆకాంక్షించారు.

## జివియంసి 21 వార్డు

# కార్పొరేట్ అభ్యర్థిగా వంశీకృష్ణ నామినేషన్

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. అభిమానుల సందడి.. ర్యాలీలు



విశాఖ సిటీ : వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ గురువారం జివియంసి 21 వార్డు తరుపున కార్పొరేట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

ముందుగా ఈస్ట్ పాయింట్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ షిర్డి సాయిబాబా వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి సన్నిధి నుంచి ప్రారంభమై పోలమాంబ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, చినవాల్తేర్ శ్రీ శ్రీ శ్రీ కనకమ్మ తల్లిని దర్శించుకొని, శ్రీ శ్రీ శ్రీ జగన్న స్వామి వారి ఆలయంలో హారతి తీసుకొని జోన్-2 వద్ద నామినేషన్ పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు, అభిమానులతో పాటు తూర్పు నియోజకవర్గ ఇంచార్జి అక్కరమాని విజయ నిర్మల, పార్టీ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# 14 వార్డుకు అనిల్ కుమార్ రాజు నామినేషన్



విశాఖ సిటీః విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 14వ వార్డుకు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున కలారి అనిల్ కుమార్ రాజు గురువారం నామినేషన్ దాఖలు చేశారు.

# నేడు నామినేషన్ దాఖలు చేయనున్న బర్కత్ అలీ



కంచరపాలెంః జీవీఎంసీ 53వ వార్డు వైసీపీ కార్పొరేటర్‌గా అధికారికంగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నట్లు వైసీపీ 53వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి బర్కత్ అలీ అన్నారు. ఈమేరకు శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటకు పంజాబ్ హోటల్ కూడలి నుంచి బయలుదేరి జ్ఞానాపురం జివిఎంసి జోన్ -4 కార్యాలయానికి ఉరేగింపుగా వెళ్లి నామినేషన్ దాఖలు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమన్నికి వైఎస్ఆర్ అభిమానులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఈసందర్భంగా ఆయన కోరారు.

# బెదిరింపులకు లొంగొద్దు



అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ దౌర్జన్యాలపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేదని.. దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నామినేషన్లు వేయలేని పరిస్థితి తీసుకొచ్చారన్నారు. బెదిరింపులు, దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హృదయాలను గెలవలేరని చెప్పుకొచ్చారు. నామినేషన్లు వేసిన వాళ్లు ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దెబ్బలు తిన్నా... బలంగా నిలబడండన్నారు. ప్రతి జనసేన, బీజేపీ అభ్యర్థి.. ధైర్యంగా ఉండి.. బెదిరింపులకు లొంగొద్దన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. 151 మంది సభ్యులున్న వైసీపీకి ఇంత భయమెందుకన్నారు. ఇక ఎన్నికలు ఎందుకని ప్రశ్నించారు.

### కరోనా వ్యాప్తిని నిరోధిద్దాం

న్యూఢిల్లీ : కరోనా వైరస్ వ్యాప్తి ఆందోళనకరమేనని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అంగీకరించారు. దేశవ్యాప్తంగా కరోనా కేసులు 73కు పెరిగాయని అసాధారణ పరిస్థితుల్లో అసాధారణ స్పందన అవసరమని ఆయన పార్లమెంట్‌లో వ్యాఖ్యానించారు.

# జెడ్‌పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- అధికారులు హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలి
- అధికారులు, సిబ్బందికి శిక్షణ
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి నాగార్జున సాగర్



విశాఖ సిటీః జెడ్‌పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వారికి కేటాయించబడిన మండల హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండి ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి నాగార్జున సాగర్ తెలిపారు. గురువారం ఆయన జెడ్‌పిటిసి, ఎంపీటీసీ రిటర్నింగ్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన గురువారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన పూర్తి అయిందని తెలిపారు. తిరస్కరించబడిన నామినేషన్ల పై అప్పీలు శుక్రవారం చేయవచ్చునని తెలిపారు. అప్పీళ్ళ పరిష్కారం 14వ తేదీ జరుగుతుందని తెలిపారు. అభ్యర్థిత్వాల ఉపసంహరణకు ఆఖరు తేదీ 14 అని తెలిపారు. ఆ రోజే పోటీ చేయు అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల దశ పూర్తి అయినందున, ఎన్నికల విధులకు కేటాయించబడిన అధికారులు, సిబ్బందికి శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ప్రత్యేకించి బ్యాలెట్ బాక్స్ ల ద్వారా ఎన్నికను నిర్వహించే విధానాన్ని, ప్రత్యక్షంగా, అనుభవపూర్వకంగా నేర్పించాలని తెలిపారు. పోలింగ్ రోజు నింప వలసిన ప్రొఫార్మాలపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. లేకపోతే కౌంటింగ్ సందర్భంగా ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులు అయిన తహసీల్దార్లు, ఎంపీడీవో లతో సమన్వయం చేసుకొని ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ద్వారా జిల్లాకు పరిశీలకులుగా నియమించబడిన సీనియర్ అధికారులు నేడు క్షేత్రస్థాయిలో పర్యటించి, తనిఖీలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీని నెం.1 స్థానంలో నిలిపేందుకు సీఎం కృషి



విశాఖ సిటీః రాష్ట్రంలో వైఎస్ఆర్‌సీపీ దశ వసంతోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా ఆ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ శుభాకాంక్షలు అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మద్దిలపాలెం వద్ద గల పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన చరిత్ర సృష్టించి, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలిపేందుకు ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. పార్టీ ఆవిర్భావం జరిగి 9 సం.అయిన సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్‌ల ప్రక్రియ బుధవారంతో పూర్తి అయిందన్నారు. ఎన్నికల ప్రక్రియలో అల్లకల్లోలం సృష్టించేందుకు టీడీపీ కుట్ర చేస్తోందని, చంద్రబాబు, జనసేన, బీజేపీ తీరు చూస్తుంటే నామినేట్ చేసుకోమనడం దారుణమని ఎద్దేవా చేశారు. ఏపీ దేశానికే తలమానికంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని అన్నారు. చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. గెలిచే సత్తా లేక కుట్రలు, కుతంత్రాలుతో ఎన్నికలు వాయిదా వేయించేందుకు కుయుక్తులు పన్నుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఏదో ఒకచోట టీడీపీ వారు గలాటాలు పెట్టుకుని చేస్తున్న అకృత్యాలు. రాష్ట్రంలో ప్రముఖుల వేరే ప్రాంతాలకి వెళ్లి నపుడు పోలీస్‌కి ఇన్ ఫార్మ్ చేస్తాం. నేను నంద్యాల ఎన్నికల ప్రచారానికి వెళ్లి నపుడు డీజీపీ కి ఇన్ ఫార్మ్ చేశాను. టీడీపీ వారు గూండాలులా ప్రవర్తించారు. బొండా ఉమ బండి గుద్దేసి ఆపకుండా వెళ్ళడం సరియైన పద్ధతా? అంబటి రాంబాబు సత్తెనపల్లి నియోజకవర్గం ఎంపీటీసీల బస్ ఆపి వారిని కొట్టి తీసుకెళ్ళిన చరిత్ర మీది. టీడీపీ అధికారంలో చాలా అరాచకాలు చేశారు. రాజకీయాల్లో ఒక విలువ వుండాలని మద్యం, డబ్బులు పంచరాదని చట్టం చేశాం. ఏదైనా జరిగితే యాప్‌లో పెట్టండి. అనంతపురంలో ఇరు వర్గాలపై కేసులు పెట్టారు. చంద్రబాబు చర్యలను సంయమనం పాటించి చూస్తున్నాం. వైసిపీ పరిపాలన చూసి ఓటేయమని కోరుతున్నాం. వైసిపీకి ఓటు వేసి స్థానిక ఎన్నికలలో అఖండమైన మెజారిటీ ఇవ్వాలని ప్రజలందరినీ కోరుతున్నామని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.

# అరాచకాలు సృష్టించి ఎన్నికలు ఆపాలని చూస్తున్నారు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం విజయవాడ 39వ డివిజన్‌కు చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మంత్రి వెల్లంపల్లి పార్టీ కండువా కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి వెల్లంపల్లి మాట్లాడుతూ.. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు దొరక్క రాష్ట్రంలో అరాచకాలు సృష్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, బొండా ఉమామహేశ్వరరావులకు మాచర్లలో ఏం పని? అని సూటిగా ప్రశ్నించారు. విజయవాడలో బొండా ఉమా, బుద్ధా వెంకన్నలు రౌడీలు అని.. రౌడీలకు చంద్రబాబు పెద్ద నాయకుడు అని విమర్శించారు. రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి ఎన్నికలు ఆపాలని టీడీపీ నేతలు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పినా చంద్రబాబుకు బుద్ధి రాలేదన్నారు. తన నియోజకవర్గంలోని 22 డివిజన్లను గెలిచి సీఎం వైఎస్ జగన్‌కు కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. పిల్లను ఇచ్చిన మామను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీలో పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. అందుకు తనే ఉదాహరణ అని చెప్పారు.

# నామినేషన్లు వేయనీయకుండా వైసీపీ అడ్డుకుంటోంది

గుంటూరు : అధికార వైసీపీ పొగరుబోతు ఎద్దులా వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ తీవ్రంగా ధ్వజమెత్తారు. నామినేషన్లు వేయకుండా వైసీపీ అడ్డుకుంటోందని, దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా దిక్కులేదని మండిపడ్డారు. బీజేపీ, జనసేన ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక ఇబ్బందులు పడి నామినేషన్లు వేసిన తర్వాత, స్క్రూటినీలో ఎన్నికల అధికారులు తీసేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పోటీచేసే అభ్యర్థుల్ని బూతులు తిడుతున్నారని, విత్‌డ్రా చేసుకోకపోతే అంతు చూస్తామని బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇంతటి దుర్మార్గమైన ఎన్నికలు ఎక్కడా, ఎప్పుడూ చూడలేదని తెలిపారు. ఏకగ్రీవం కోసమే ఎన్నికలు నిర్వహిస్తున్నారని, పోలీసులను అడ్డం పెట్టుకొని గెలవాలని చూస్తున్నారన్నారు.

# పట్టుదల కలిగిన నాయకుడు సీఎం జగన్

కాకినాడ: శత వసంతాల పాటు వైఎస్సార్ సీపీ తిరుగులేని పార్టీగా ముందుకెళ్తుతుందని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సంస్కరణలు వైఎస్సార్‌సీపీని ఒక చారిత్రక పార్టీగా తీర్చిదిద్దబోతున్నాయని పేర్కొన్నారు. పట్టుదల కలిగిన నాయకుడు పార్టీని నడిస్తున్నారని.. బడుగు బలహీన వర్గాల కోసం వైఎస్ జగన్ ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా బీసీలకు పది శాతం రిజర్వేషన్లు అదనంగా ఇవ్వాలని సీఎం జగన్ ఆదేశించా రన్నారు. దేశంలోనే ఏపీని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు.

### చంద్రబాబుకు మరోక ఆలోచన ఉండదు..

యజ్ఞాన్ని ఎలా భగ్నం చేయాలన్న ఆలోచనే తప్ప.. ప్రతిపక్ష నేత చంద్రబాబుకు మరోక మంచి ఆలోచన ఉండదని దుయ్యబట్టారు. విజయవాడ ఎన్నికలు వదిలేసి మాచర్ల వరకు బోండా ఉమా వంటి నేతలు ఎందుకు వెళ్లాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. అలజడి సృష్టించడం ద్వారా సమస్య ఉత్పన్నం చేసి లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. బలవంతంగా ఎవర్నో ఒకరిని పెట్టాల్సిన పరిస్థితికి టీడీపీ దిగజారి పోయిందన్నారు. బాబు ఎన్ని ఎత్తుగడలు వేసినా.. ప్రజాభిమానం జగన్‌కు మెండుగా ఉందన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com